1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శుక్రవారం | సెప్టెంబర్ 22, 2023 | www.navatelangana.com

శిశిరక్ష హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవాలి

- జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

ప్రభుత్వ వైఫల్యాల వల్లనే, కామారెడ్డి జిల్లా కేంద్రంలో పుట్టగొడుగుల్లా ప్రైవేటు ఆస్పత్రులు పుట్టుకొస్తున్నాయని, అనుభవము లేని వైద్యులచే వైద్యం చేయడం వలన, ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారనిజిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యం అందించే ఆస్పత్రులు, వ్యాపార సంస్థలు గా మారాయని గురువారం జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రానికి చెందిన శిశురక్ష ఆసుపత్రిలో గత వారం పది రోజుల్లో ఇద్దరు, వైద్యుల నిర్లక్ష్యంతో మృతి చెందారని, జిల్లా వైద్యాధికారికి సమాచారం అందించినా స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రైవేటు ఆసుపత్రిలో నిర్లక్ష్యం వహించకుండా, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని పేర్కొన్నారు.

నిమజ్జనం కోసం.. నీటితో నింపుతూ..

- వినాయకుల బావిలోకి ట్యాంకర్‌లో నీటి సరఫరా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మున్సిపల్ ట్యాంకర్‌లతో బావిని నింపుతున్న సిబ్బంది

నగరంలోని వినాయక్‌నగర్‌లోని వినాయక బావిలో నీటిని నింపే ప్రక్రియను మున్సిపల్ అధికారులు ప్రారంభించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేపట్టారు. నేటి నుంచి నిమజ్జన ప్రక్రియ ప్రారంభించనున్న నేపథ్యంలో ముందస్తుగా వినాయకుల బావిలో నీటిని నింపుతున్నారు. ప్రతి రోజు ఐదు ట్యాంకుల నీటితో బావిని నింపుతున్నట్టు అధికారులు తెలిపారు. ఇది వరకే పూడిక తీత పనులు చేపట్టి బావి చుట్టూ రంగులు అద్ది అందంగా తీర్చిదిద్దారు.

మీ'సేవ'కు మరోరేటు

- పలు మీసేవా సెంటర్‌లలో అడ్డుగోలుగా దోపిడీ
- ఒక్కో సర్టిఫికేట్‌కు అదనంగా వసూళ్లు
- పర్యవేక్షించని జిల్లా అధికారులు

నవతెలంగాణ-భిక్కనూర్

ప్రజలు, రైతులు, విద్యార్థులు, ప్రజలకు అవసరమయ్యే ధ్రువపత్రాల కొరకు మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ కార్యాలయాలలో పనులు సులభతరం చేయడానికి ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాలలో ఒక్కో ధ్రువపత్రానికి ఒక్కో విధంగా ధరలను కేటాయించగా.. పలు మీ సేవ నిర్వాహకులు మాత్రం కేటాయించిన ధరల కంటే అధికంగా సుమారు ఒక్కో ధ్రువపత్రానికి 20 నుండి 50 రూపాయలు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అత్యవసరం అయితే 100 నుండి 200 రూపాయలు వసూలు చేసి సర్టిఫికెట్లను అందజేస్తున్నట్టు భోగట్టు.

జిల్లాలోని పలు మీసేవ కేంద్రాలలో యదేచ్ఛగా దోపిడీకి పాల్పడుతున్న జిల్లా అధికారులు కానీ, మీసేవ మేనేజర్లు కానీ తనిఖీలు చేసి దోపిడీపై చర్యలు తీసుకున్నట్లు ఎక్కడా కూడా దాఖలాలు లేవు. కనీసం తనిఖీలు చేసిన సందర్భాలు కూడా కనిపించడం లేదు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా పలు మీసేవ సెంటర్‌ల నిర్వాహకులు కోరినంత ఇస్తేనే దరఖాస్తు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇవ్వని పక్షంలో దరఖాస్తు చేయరు ధ్రువపత్రం రాదు.

భిక్కనూరు మండల కేంద్రంలో ఈ మధ్యకాలంలో ఒక వ్యక్తి మీసేవ కేంద్రానికి వెళ్లి మిస్సింగ్ సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేయాలని మీసేవ కేంద్రానికి వెళ్తే నిర్వాహకులు ధ్రువపత్రాన్ని దరఖాస్తు చేసి రసీదు ఇచ్చారు. రసీదు పై ఉన్నంత ధర చెల్లిస్తే అదనంగా 100 రూపాయలు వసూలు చేశారని, ఎందుకని ప్రశ్నిస్తే సర్వీస్ ఛార్జ్ అని ఆ వ్యక్తి తెలిపారు. ఇలా ఒక్క భిక్కనూర్‌లోనే కాకుండా పలు కేంద్రాల్లో అడ్డగోలుగా దోచుకుంటున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేని కారణంగా నిర్ణయించిన ధర కంటే ఇష్టానుసారంగా అధిక డబ్బులు వసూలు చేసి దోపిడీకి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



అత్యవసర సమయంలో ధ్రువపత్రాలు కావాలని మీసేవ కేంద్రాలకు వెళ్తే 100 నుండి 200 రూపాయలు వసూలు చేసి దరఖాస్తు చేస్తున్నారని. అత్యవసర సమయంలో చేసేది లేక చెల్లించాల్సి వస్తుందని బాధితులు తెలిపారు. ఒక ధ్రువపత్రం దరఖాస్తు చేసిన తర్వాత సంబంధిత అధికారుల డిజిటల సైన్ అవసరం ఉంటుంది. అత్యవసర సమయంలో సంబంధిత అధికారుల కార్యాలయాలలో ఆపరేటర్లు సైతం డబ్బులు తీసుకొని అధికారులకు తెలియకుండానే డిజిటల్ సైన్ చేస్తున్నట్లు సమాచారం.

యదేచ్ఛగా దోపిడీకి పాల్పడుతున్న మీసేవ కేంద్రాలపై జిల్లా అధికారులు, మీసేవ కేంద్రాల జిల్లా మేనేజర్లు చర్యలు తీసుకొని దోపిడిని అరికట్టాలని, అత్యవసర సమయంలో సంబంధిత అధికారులు విద్యార్థులకు, ప్రజలకు, రైతులకు ధ్రువపత్రాలను అందించాలని బాధితులు కోరుకుంటారు. మీసేవ కేంద్రాల దోపిడి పై జిల్లా అధికారులను వివరణ కోరగా దోపిడీకి పాల్పడుతున్న మీసేవ కేంద్రాలపై తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాల్సిన జిల్లా అధికారులు ఫిర్యాదు ఇస్తేనే తనిఖీలు చేస్తామని ఉచిత సలహాలు ఇస్తున్నారు.

అధిక డబ్బులు వసూలు చేస్తే ఫిర్యాదు చేయండి

ఎమ్మార్వో శివప్రసాద్

మీసేవ కేంద్రాలలో నిర్ణయించిన ధర కంటే అధిక డబ్బులు వసూలు చేస్తే తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని, ఎవరు కూడా కేంద్రాలలో ఉన్న ధరల పట్టిక కంటే ఎక్కువ డబ్బులు చెల్లించవద్దని తహసీల్దార్ సూచించారు.

మిస్సింగ్ సర్టిఫికెట్‌కు అదనంగా 100 వసూలు

బాధితుడు

భిక్కనూర్ పట్టణంలో ఉన్న ఓ మీసేవ కేంద్రంలో మిస్సింగ్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేస్తే రసీదులోని ధర కంటే 100 రూపాయలు ఎక్కువగా వసూలు వసూలు చేశారు. ఎందుకని ప్రశ్నిస్తే సర్వీస్ ఛార్జ్ తెలిపినట్లు బాధితుడు తెలిపారు.

పోడు పట్టాలు పొందిన లబ్ధిదారుల వివరాలు సేకరించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)


మాట్లాడుతున్న కలెక్టర్

పోడు పట్టాలు పొందిన లబ్ధిదారుల సమగ్ర వివరాలను మండల స్థాయి అధికారులు సేకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం మండల స్థాయి అధికారులతో గిరి వికాసం పథకం అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఇద్దరు నుంచి అయిదుగురు వరకు ఈ పథకంలో లబ్ధిదారులు ఉండవచ్చని తెలిపారు. లబ్ధిదారుల భూమి ఐదెకరాల వరకు ఉండాలని చెప్పారు. లబ్ధిదారులకు విద్యుత్ సౌకర్యం, సాగునీటి వసతి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు విద్యుత్ సౌకర్యం కోసం మీ సేవలో రిజిస్ట్రేషన్ చేయించుకునే విధంగా చూడాలన్నారు. పోడు భూములు సాగులోకి వచ్చే విధంగా చూడాలన్నారు. సమావేశంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి, జిల్లా భూగర్భ జలాల అధికారి సతీష్ యాదవ్, ఎంపీడీవోలు, ఎంపీవోలు, అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు ఇడ్లీలు అందజేత

నవతెలంగాణ-పిట్లం


అంగన్‌వాడీలకు ఇడ్లీలు అందజేస్తున్న శివకుమార్

అంగన్‌వాడీల సమ్మెకు ప్రభుత్వం స్పందించకపోవడంతో దారుణమని మండల కేంద్రంలోని ఓ టిఫిన్ సెంటర్ యజమాని బండారి శివకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గల ఆర్ అండ్ బి రోడ్డుపై అంగన్వాడీ టీచర్లు , హెల్పర్లు నిర్వహిస్తున్న సమ్మెకు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించి , తన వంతు సహకారంగా సమ్మె నిర్వహిస్తున్న వారందరికీ ఇడ్లీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలీచాలని వేతనంతో ఎన్నో ఇబ్బందుల తో కాలమెల్లదీస్తున్న అంగన్వాడీ టీచర్లు , హెల్పర్లపై ప్రభుత్వము మొండి వైఖరి విడనాడి , తక్షణమే వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ , కనీస వేతనంలో భాగంగా 26 వేల రూపాయల వేతనము , పిఎఫ్ , ఈఎస్ఐ తదితర డిమాండ్లను ప్రకటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాధా , సెక్టర్ లీడర్లు అన్నారం అనురాధ , జంగం సుమలత , సుజాత , కారేగావ్ అనురాధ టీచర్లు గంగామణి , శోభ తదితరులు పాల్గొన్నారు.

సిరికొండలో కత్తిపోట్ల కలకలం

- హైదరాబాద్ కాలా పత్తర్ గ్యాంగ్ పని..?
- పీడీఎస్ బియ్యం దందా వికటించి ఇరు వర్గాల మధ్య ఘర్షణ

నవతెలంగాణ-సిరికొండ

సిరికొండ మండల కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి కత్తిపోట్లు కలకలం రేపాయి. కుటుంబీకులు, స్థానికుల వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మమ్మద్ అన్సార్ సీనియర్ బారాస నాయకులు గత కొంతకాలంగా సిరికొండ గ్రామానికి చెందిన రెహమాన్ అనే వ్యక్తితో కలిసి పిడిఎస్ బియ్యం దందా నిర్వహిస్తున్నాడు. గత కొంతకాలంగా బియ్యం డబ్బుల విషయంలో తనను రెహమాన్ మోసం చేస్తున్నాడని భరించలేక హైదరాబాద్‌కు చెందిన కాలా పత్తర్ సుపారి గ్యాంగ్ కు సుపారీ ఇచ్చి రెహమాన్‌ను బెదిరించవలసిందిగా కోరాడని, మండల కేంద్రంలోని ఎంఎం ఫంక్షన్ హాల్ లో అర్ధరాత్రి వరకు మద్యం సేవించారని అనంతరం సుపారి గ్యాంగ్ కు మరియు అన్సార్ మధ్యలో వివాదం తలెత్తడంతో అసాద్ అనే వ్యక్తి అన్సార్ ను విచక్షణ రహితంగా కత్తితో దాడి చేసి నాలుగు పోట్లు పొడిచారని తెలిసింది. అదే సమయంలో ఫంక్షన్ హాల్ యజమాని ముషీర్ కూడా అక్కడే ఉన్నట్లు సమాచారం. సదరు వ్యక్తిని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఏదేమైనప్పటికీ జిల్లా స్థాయిలో పిడిఎఫ్ బియ్యం దందా సిరికొండ మండల కేంద్రంలో చలామణి అవుతున్న, అధికారులు లంచాలకు కక్కుర్తి పడి చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారని, ఒక పీడియస్ బియ్యం కాకుండా గంజాయి, మత్తు పదార్థాలు కూడా మండలంలో అధికంగా చలామణిలో ఉన్నట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు కళ్ళు తెరిచి ఇలాంటివి మళ్లీ జరగకుండా చూడాలని కోరుతున్నారు.

ఫిష్ పాండ్‌ను సందర్శన



ఫిష్‌పాండ్‌ను పరిశీలించి మాట్లాడుతున్న డీఆర్డీవో పథక సంచాలకులు సాయన్న

నవతెలంగాణ-రాజంపేట్

మండలంలోని అర్గొండ గ్రామంలో గల ఎర్ర కవిత నిర్వహిస్తున్నటువంటి ఫిష్ పౌండ్‌ను గురువారం డిఆర్డిఓ పథక సంచాలకులు సాయన్న సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఫిష్ పాండ్ గురించి లబ్ధిదారు ఎర్ర కవిత కు వివరించారు. నిర్వహణ చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో మిమ్మల్ని చూసి వేరే వారు కూడా ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఏపిఎం సాయిలు, సిసి సాయిలు గ్రామ ఉపసర్పంచ్ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

వరిలో మొగి పురుగు నివారణ చేపట్టాలి

జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి


సూచనలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి

నవతెలంగాణ-రామారెడ్డి

వరిలో మొగి కాండం తొలిచే పురుగు నివారణ చర్యలు చేపట్టాలనిజిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి రైతులకు సూచించారు. మండలంలోని ఇస్సన్నపల్లి గ్రామ పరిధిలోని వరి పంట పొలాలను గురువారం క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించారు. రైతులడిగిన సందేహాలకు, సమస్యలకు పరిష్కార మార్గాలను సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హరీష్ కుమార్, ఏ ఈ ఓ రాకేష్, రైతులు కందూరి చిన్న లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్‌లు పరిష్కరించుకుంటే

25 నుంచి సమ్మె బాట

- సమ్మె నోటీసులు అందజేసిన ఆశాలు

నవతెలంగాణ-విలేకరులు


భిక్కనూర్‌లో వినతిపత్రం అందజేస్తున్న ఆశాలు..


బీర్కూర్‌లో..

ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు చెల్లిం చాలని, కార్మికులకుగా గుర్తించి ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని, పని భారం తగ్గించి అధికారులు వేధింపులు మానాలని తదితర డిమాం డ్లు పరిష్కరిం చాలని ఆశాలు డిమాండ్ చేశారు. లేకుంటే ఈ నెల 25వ తేదీ నుంచి సమ్మె బాట పట్టను న్నట్టు తెలిపారు. సీఐటీయూ ఆధ్వర్యంలో పలు మండలాల్లో ఆందోళనలు చేపట్టి సమ్మె నోటీసు అందజేశారు.

నసురుల్లాబాద్ : ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా కమిటీ పిలుపు మేరకు ఆశ యూనియన్ ఆధ్వర్యంలో ఆశలు గురువారం బీర్కూర్ పీహెచ్‌సీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ నాయకురాలు మాట్లాడుతూ ప్రభుత్వం ఆశలతో సర్వేలు చేయించుకొని వారి సమస్యలను పరిష్కరించకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తుందని ఆరోపించారు. అధికారుల వేధింపులు ఆపాలని, ఆశలకు కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.25 లక్షల ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు డాక్టర్ నందినికి వినతి పత్రం అందిం చారు. ప్రాథమిక ఆసుపత్రి నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తల సమస్యలు పట్టించుకోరా

బాన్సువాడ : బాన్సువాడ పట్టణంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించగా సీఐటీయూ జిల్లా నాయకులు ఖలీల్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలతో ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయిస్తుందని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ కార్యకర్తల సమస్యల పరిష్కారంలో విఫలమ య్యాయ న్నారు. 45వ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసు మేరకు ఆశలను కార్మికులుగా గుర్తించి పీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధత సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ దానయ్యకు వినతి పత్రం అందించారు.

భిక్కనూర్ : న్యాయమైన సమస్యలు పరిష్కరించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీ నుండి నిరవధిక సమ్మె కొనసాగించనున్నట్లు ఆశా వర్కర్ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వో శివ ప్రసాద్ కు గురువారం సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు పద్మ, లావణ్య మాట్లాడుతూ తమ ప్రాణాలకు తెగించి కరోనా సమయంలో ఎంతో మంది ప్రాణాలను కాపాడిన తమకు ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలని, అధికారుల వేధింపులు మానుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-భిక్కనూర్


గ్రామాల అభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, పట్టణ సర్పంచ్ తునికి వేణు, ఎంపీటీసీ సువర్ణ ప్రభాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో రెండు లక్షల ఎంపీటీసీ నిధుల సహాయంతో తాగునీటి ఎద్దడికి ఇటీవల బోరు తవ్వకం తవ్వించి గురువారం బోరు మోటర్ ను బిగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బోరు మోటర్ తవ్వకానికి రెండు లక్షల నిధులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, జడ్పీటీసీ పద్మ నాగభూషణం గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు రెడ్డి, సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, ఉప సర్పంచ్ బోడ నరేష్, సొసైటీ ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అంబల్ల మల్లేశం, ఆలయ కమిటీ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించి

కేసీఆర్ విశ్వసనీయత నిరూపించుకోవాలి

- సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు ప్రభాకర్

నవతెలంగాణ-తాడ్వాయి



మాట్లాడుతున్న ప్రభాకర్

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డి ప్రజలు ఎదుర్కొంటున్న పోడు భూములకు పట్టాలు, నిరుపేదలకు గృహలక్ష్మి, 2006 అటవీ హక్కుల చట్టం అమలు,దళిత బంధు,గిరిజన బంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు, బీడి కార్మికులకు ఆంక్షలు లేకుండా జీవనభృతి, వ్యవసాయ కార్మికులకు జీవనభృతి అమలు, నిరుద్యోగులకు భృతి తదితర ప్రధాన సమస్యలను పరిష్కరించి విశ్వాసనీయతను చాటుకోవాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు ప్రభాకర్ డిమాండ్ చేశారు. గురువారం కామారెడ్డిలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ఆ పార్టీ కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ నాయకులు ప్రకాష్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేసీఆర్ కామారెడ్డి ప్రజలకు చేసింది ఏమి లేదని ముఖ్యంగా రైతాంగాన్ని పూర్తిగా విస్మరించి వారి ఆత్మహత్యలకు ప్రభుత్వం కారణమైయిందని అని అన్నారు. కామారెడ్డి జిల్లాలో లింగంపేట్, గాంధారి, రామారెడ్డి, ఎస్ ఎస్ నగర్, డోంగ్లీ, నాగిరెడ్డిపేట, పిట్లం,బిచ్కుంద, జుక్కల్ మండల గ్రామాల్లో 100ఏండ్లకు పైగా గిరిజన, గిరిజనేతర ప్రజానీకం నివసిస్తున్నారని 40-50 ఏండ్లుగా పొడుభూములను కొట్టుకొని జీవిస్తున్న గిరిజన, గిరిజనేతరలకు పోడు భూముల పట్టాలు ఇవ్వడంలో మొండి చేయి చూపాడని విమర్శించారు. పార్టీ కామారెడ్డి జిల్లా కార్యదర్శిగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా కేసీఆర్ వచ్చిన, ఎవరు వచ్చిన ఒరిగేది ఏమిలేదు అన్నారు. ముందు ఈ ప్రాంత సమస్యలపై దృష్టిసారించి పరిష్కరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి బల్‌రాజ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సురేష్, ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు పరమేష్, నాయకులు నారాయణ, దేవిదాస్, సుశీల్, బాబన్న, కిషోర్, అఫ్రూజ్ తదితరులు పాల్గొన్నారు.

భార్య నిప్పంటించిన ఘటనలో

చికిత్స పొందుతూ భర్త మృతి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోనాపూర్ గ్రామంలో ఈనెల 11వ తేదీన భార్య పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో చికిత్స పొందుతున్న భర్త వేముల రాజు పరిస్థితి విషమించి మృతి చెందినట్లు భీంగల్ సిఐ వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. కోనాపూర్ గ్రామంలో వేముల రాజు అనే వ్యక్తి మీద తన భార్య వేముల సుజాత పెట్రోల్‌పోసి నిప్పంటించి తన భర్తను హత్య చేయడానికి ప్రయత్నించిన విషయం విధితమే. ఈ ఘటనలో తీవ్ర కాలిన గాయాలైన వేముల రాజు వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సాయంత్రం సమయంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య సుజాతపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. ఆమెను ఇది వరకే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

నవతెలంగాణ-లింగంపేట్


మృత్యువాత పడ్డ గేదె

లింగంపేట మండలంలోని అయ్యపల్లి తండాలో బుధవారం సాయంత్రం విద్యుత్ షాక్ తగిలి గేద మృతి చెందిందని తాండ సర్పంచ్ జిలియా నాయక్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. అయ్యపల్లి తండాకు చెందిన దేవ సోత్ శంకర్‌కు చెందిన గేద రోజువారీగా మేతకు వెళ్ళి సాయంత్రమైనా తిరిగి రాకపోవడం గేద ఆచూకీ కోసం వెతికారు. గురువారం ఉదయం తాండ సమీపంలోని వ్యవసాయ వరి సమీపంలో విద్యుత్ వైర్ కి తగిలి మృతి చెంది ఉండడంతో తాండావాసులకు బాధితుడు సమాచారం అందించారు. పశువైద్యాధికారులకు సమాచారం అందించారు. విద్యుత్ వైరుకు తగిలి మృతి చెందడంతో రూ.80 వేల వరకు ఆస్తినష్టం వాటిల్లినట్టు తెలిపారు. నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు.

ఘనంగా రైతు దినోత్సవం

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండల కేంద్రంలోని సుబాష్ విగ్రహం వద్ద రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బలరాం చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమం భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు కోతి లింగా రెడ్డి, లక్ష్మారెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో బీమా మేళ

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో పోస్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో బీమా మేళా కార్యక్రమాన్ని సర్పంచ్ పోతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో 399 రూపాయలకు 10 లక్షల రూపాయల ప్రమాద బీమా ప్రతి ఒక్కరు చేసుకోవాలని ఐపిపిబి మేనేజర్ పవన్ రెడ్డి తెలిపారు. పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో మరిన్ని పథకాలు అమలులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ రాజేందర్, బిపిఎం సిద్దరాములు, సుధకర్, రాజు, రచన, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

పీఆర్సీ బకాయిలు ఇవ్వాలి

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ కార్మికులకు పీఆర్సీ బకాయిలు, బకాయి వేతనాలు ఇచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని బీఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ అన్నారు. మున్సిపల్ కార్మికులకు 8 నెలల పీఆర్సీ బకాయిలు, రెండు నెలల వేతనాల బకాయిలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి సమ్మె శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. మున్సిపల్ కార్మికులకు 8 నెలల పీఆర్సీ బకాయిలు రెండు నెలల వేతనాలు ఇవ్వాలని కోరితే మున్సిపల్ కమిషనర్ బాధ్యత రాహిత్యంగా డబ్బులు లేవు కాబట్టి నన్ను మీ జీతాల కోసం నన్ను ఎక్కడైనా తాకట్టు పెట్టుకొండి అంటూ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గత 15 రోజుల క్రితం జిల్లా కలెక్టర్, కార్మిక శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్ లకు సమ్మె నోటీసు ఇచ్చామని తెలిపారు. అయినా మున్సిపల్ కమిషనర్ స్పందించక పోవడం వల్లనే కార్మికులు సమ్మె పోరాటానికి వెల్లకతప్పలేదని వెల్లడించారు. బహుజన మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్షత ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బ్యాగరి అశోక్, కార్యదర్శి రాజేశ్వర్ నాయకులు రాజన్న, శ్రీవాస్, సిహెచ్ ప్రసాద్, రేఖా,పోశవ్వ, భూ లక్ష్మీ కార్మికులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు జీవన భృతి రూ.4 వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-ముప్కాల్

బీడీ కార్మికులందరికీ జీవన భృతి రూ.2,016 నుంచి రూ.4,000 వేల రూపాయలు తక్షణమే పెంచి ఇవ్వాలని ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ముత్తన్న ఆధ్వర్యంలో బీడీ కార్మికులు తహశీల్దార్ వనజ రాణికి గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ముత్తెన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఎలాంటి ఆంక్షలు లేకుండా బీడీ కార్మికుల పింఛన్ జీవన భృతి రూ.4 వేలు అందివ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయం ముందర అంగన్‌వాడీ ఉపాధ్యాయుల నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ముత్తన్న, ఎండి నజీర్, తూర్పాటి శ్రీనివాస్, విజయ, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపాల వద్ద అన్నదానం

నవతెలంగాణ-ఎడపల్లి/రెంజల్

మండల కేంద్రంలోని వీరభద్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో లక్ష్మణ్ కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి భక్తులకు అన్నదానం చేపట్టారు. అలాగే పలు గ్రామాలలోని గణేష్ మండపకులు సైతం గ్రామస్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

సాటాపూర్ రామాలయంలో అన్నదానం..

రెంజల్ : మండలంలోని సాటాపూర్ రామాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. రామాలయంలో మొదటిసారిగా వినాయక విగ్రహ ప్రతిష్టాపన చేపట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రామాలయ కమిటీ చైర్మన్ నితీన్, స్థానిక సర్పంచ్ ఏకార్ పాషా, కంఠం గంగారాం, చంద్రశేఖర్, సాయిలు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్ష విరమణ

- తాత్కాలికంగానే..
- దీక్ష శిబిరాన్ని సందర్శించి, దీక్షలు విరమింపజేసిన జిల్లా విద్యాశాఖ అధికారి

నవతెలంగాణ-నిజామాబాద్(బోధన్)


పండ్ల రసం ఇచ్చి దీక్ష విరమింపజేస్తున్న డీఈవో

తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ గత 20 రోజులుగా జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపడుతున్న రిలే దీక్షలు గురువారం తాత్కాలికంగా విరమించారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ కార్యదర్శి రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై స్పష్టమైన హామీ లభించినందున గత 20 రోజుల నుండి జరుగుతున్న రిలే నిరాహార దీక్షలను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని, ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా ఐదు లక్షలు అమలు చేయాలని, మహిళలకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవు మంజూరి చేయాలని, నిరాహార దీక్షలు జరిగిన రోజులలో వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పష్టమైన హామీ ఇవ్వడంతో సమగ్ర శిక్ష ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు విరమించినట్టు తెలిపారు.

దీక్ష శిబిరాన్ని సందర్శించిన డీఈవో....

సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపడుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ సందర్శించి వారి సమస్యలు తెలుసుకున్నారు. జిల్లా జేఏసీ నాయకులు డీఈవో దుర్గాప్రసాద్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. అనంతరం డీఈఓ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు అష్రాఫ్ కి పండ్ల రసం ఇచ్చి దీక్షలను విరమింపచేశారు. దీక్షలకు సంపూర్ణ సహకారం అందించిన వారికి జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గాయకులు బాబు, రేఖలు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. డప్పు కళాకారులు లక్ష్మణ్ దప్పుల దరువు దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి పడకంటి శ్రీనివాసరావు, జిల్లా జేఏసి అధ్యక్షులు దిలీప్, బాబు, గంగాధర్, శివానంద్, యూసుఫ్, లక్ష్మణ్, దశరథ్, కవిత, నాగరాణి, రేఖ, రాము, నవీన్, భూపేందర్ తదితరులు పాల్గొన్నారు.

వర్షంలోనూ నిరవధిక సమ్మె

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి/బోధన్

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు అంగన్వాడి టీచర్లు చేపట్టిన నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరుకుంది. గురువారం వర్షం కురుస్తున్నా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ల యూనియన్ అధ్యక్షురాలు గోదావరి మాట్లాడుతూ తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమకు కనీస వేతనం 26000 ఇవ్వాలని ఈ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడి టీచర్లు ఆయాలు వందమంది వరకు పాల్గొన్నారు.

మోకాళ్లపై నిలబడి అంగన్వాడీల నిరసన..

బోధన్ : తమ ఉద్యోగాలను తక్షణమే పర్మినెంట్ చేసి న్యాయం చేయాలని కోరుతూ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు గురువారం బోధన్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్ష శిబిరంలో మోకాళ్లపై నిలబడి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ దీక్షలు గురువారం నాటికి 11 రోజుకు కొనసాగాయి.ఈ నిరసనలో సీఐటీయూ జిల్లా నాయకులు సాగర్ సంఘీభావం తెలిపారు.పూర్ణిమ, లావణ్య, రేఖ, రాణి, పద్మ, భారతిబాయి, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

మాదాపూర్ ఉప సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి

నవతెలంగాణ- జక్రాన్‌పల్లి

మండలంలోని మాదాపూర్ గ్రామంలో ఉపసర్పంచ్ నీరడి ఆశమ్మ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి గురువారం పరామర్శించారు. ఉప సర్పంచ్ కుమారుడు విజయ్ ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం ద్వారా 5 లక్షల రూపాయలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, వసంతరావు, రామచంద్రరెడ్డి, అరుణ్, రామ్‌రెడ్డి, అక్బర్‌బాయ్, రహమద్, బాలయ్య, కుడల గంగారామ్, వినోద్, పీర్ సింగ్, రాజేష్, ప్రణయ్, వంశీ, సుధీర్, అనిల్, రాజు, రోహిత్, మధు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై మొక్కజొన్న ఆరబోయొద్దు

నవతెలంగాణ-ముప్కాల్

మొక్కజొన్న కంకులు రోడ్లపైన ఆరబోయడంతో తరుచు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ముప్కాల్ ఎస్ఐ భాస్కరచారి అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులు తమ సొంత స్థలాల్లో మొక్కజొన్న అరబెట్టుకోవాలని సూచించారు. వాహనదారులకు ఇబ్బందులు కలుగజేస్తే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఈ పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆర్మూర్ నియోజకవర్గంలోని మాణిక్ బండార్ చెక్కు ప్రాంతంలోని రహదారి దిగ్బంధం చేసినట్టు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనుక ప్రమోద్ తెలిపారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ స్థాపించిన నాటి నుంచి బీజేపీ అంత్యోదయ సిద్ధాంతానికి అనుగుణంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమానికి బీజేపీ మద్దతు ఇస్తూనే ఉంది కానీ బిల్లుకు చట్టబద్ధత విషయంలో జాప్యం చెయ్యడం మాదిగ సమాజాన్ని దారుణంగా మోసం చేయడమే అవుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంఛార్జి శనిగరం మురళి కృష్ణ, ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి సరికేల పోషెట్టీ, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి మంద ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగం రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు రోడ్డ ప్రవీణ్, జాతీయ నాయకురాలు పెద్దోళ్ల యమున, జిల్లా నాయకురాలు సుధ, రోడ్డ స్వప్న, రఘు, ప్రదీప్, మనోజ్, శ్రీను, గంగాధర్, ముత్తెన్న తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల తనిఖీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి ఒకటి, రెండు, కేంద్రాలలోని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి రికార్డులను పరిశీలించారు. అనంతరం పోషణ మాసంలో భాగంగా చిన్నారుల తల్లిదండ్రులతో ఆమె ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఆమె వెంట అంగన్వాడి టీచర్లు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అన్నదమ్ముల మధ్యనే..

భూ వివాదంలో ఘర్షణ

ఒకరు మృతి

నవతెలంగాణ-ఆర్మూర్

భూమి విషయంలో అన్నదమ్ముల మధ్య పంచాయితీ గొడవకు దారితీయగా జరిగిన గొడవలో కిందపడి అన్న మృతి చెందిన ఘటన పట్టణంలో గురువారం వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి... నారాయణపేట రాజరెడ్డి, రాజ్ కుమార్ ఇద్దరు అన్నదమ్ముల మధ్య భూమి పంచాయతీ ఏళ్ళ నుండి కొనసాగుతుంది. అయితే బుధవారం సాయంత్రం ఇదే విషయంలో మద్యం మత్తులో ఉన్న నారాయణపేట రాజరెడ్డి పొలం వద్ద తమ్ముడు రాజ్ కుమార్ భార్య స్వప్నతో వాగ్వివాదానికి దిగి ఆమెపై చేయి చేసుకున్నాడు. అదే సమయానికి అక్కడికి చేరుకున్న రాజ్‌కుమార్ తన భార్యను కొట్టడాన్ని చూసి అన్నతో వివాదానికి దిగి తోపు లాడుకున్నారు. రాజరెడ్డి కిందపడడంతో తలకు గాయమై హాస్పిటల్‌కు తీసుకువెళుతుండగా మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించామని స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ బాబు తెలిపారు. మృతుని తమ్ముడు రాజ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

లండన్‌లో గణేష్ నిమజ్జనం

నవతెలంగాణ-నిజామాబాద్

లండన్ తెలుగు గణేష్ ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ నరేష్ మేడిశెట్టి ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం లండన్‌లో గణేష్ నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు వారందరూ 300 మంది సభ్యులతో ఒకే దగ్గర చేరి గణేష్ నిమర్జన ర్యాలీ చేపట్టారు.


నిమజ్జన వేడుకల్లో తెలుగు ప్రజలు

కొండ లక్ష్మణ్ బాపూజీ..

తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచారు

- సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు గోర్త రాజేందర్

నవతెలంగాణ-ఆర్మూర్


విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గోర్త రాజేందర్

తెలంగాణ ఉద్యమానికి అండగా నిలబడ్డ నాయకులు కొండ లక్ష్మణ్ బాపూజీ అని సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు గోర్తా రాజేందర్ తెలిపారు. మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి దశ తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసి, తెలంగాణ ఉ్యమకారులకు అండగా నిలబడ్డారని, మలిదశ ఉద్యమానికి తన స్వంత ఇల్లు(జలదృష్యం)ను ఇచ్చారు. తన చివరి శ్వాస వరకు తెలంగాణ కొరకు ఉద్యమించారని, బీసీల గొంతును గల్లి నుండి ఢిల్లీ వరకు వినిపించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ సాయిబాబాగౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆరిగెల భవేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా అధికార ప్రతినిధి జస్సు అనిల్ కుమార్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు యామాద్రి భాస్కర్ తదితరులు కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులు అర్పించారు.

నివాళులర్పించిన పద్మశాలీలు..

తెలంగాణ ఉద్యమ నేత, స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని చేనేత కాలనీ చౌరస్తా వద్ద గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద పద్మశాలి సంఘం 5వ తర్ప ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన బి.ఆర్.ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డి ముందుగా బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజేశ్వరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి దశ, మలి దశ ఉద్యమాలలో పాల్గొని ఆయన చేసిన పోరాటాల గురించి ఆయన నిర్వహించిన ఉద్యమ స్ఫూర్తి గురించి కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సంగీతా ఖాందేష్, బండారి ప్రసాద్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు అంబల్ల శ్రీనివాస్, గుజ్జేటి రాము, ప్రధాన కార్యదర్శి ఘనపురం సంతోష్, రవీందర్, భాస్కర్, పద్మశాలి ఆర్మూర్ నియోజకవర్గ అధ్యక్షులు దాసరి సునీల్, రాష్ట్ర నాయకులు బిజ్జు దత్తాద్రి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు రాంపూర్ బొడ్డు గంగాధర్, 5వ తర్ప అధ్యక్షులు కట్కం నరేందర్, మాజీ కౌన్సిలర్ గుద్దేటి రమేష్, కొక్కుల సాగర్, మ్యాక మోహన్‌దాస్, అంబల్ల తిరుపతి, ఆడెపు ప్రభాకర్, జింధం నరహరి, కురికెల్ల ఆత్మచరణ్, డాక్టర్ నరహరి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల దశలవారీ ఆందోళనలు జయప్రదం చేయండి


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

మధ్యాహ్న భోజన కార్మికుల దశల వారి ఆందోళనలను జయప్రదం చేయాలని సిఐటియూ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దశల వారి ఆందోళనలు జయప్రదం చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు చామంతి లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ పిలుపునిచ్చారు. ఈనెల 23న మండల కార్యాలయాల ముందు ధర్నాలు, 25 నుండి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయాలని, అయినా ప్రభుత్వం స్పందించకపోతే ఈనెల 28 నుండి నిరవధిక సమ్మెకు వెళ్లాలని అన్నారు. జిల్లాలో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ గంగాధర్, సురేందర్ రెడ్డి, లక్ష్మి, శిరీష, లక్ష్మి, బాలరాజు, తుకారం నాయక్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

సైకో పోవాలి.. సైకిల్ రావాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


బైక్ ర్యాలీ చేపట్టిన టీడీపీ నాయకులు

సైకో పోవాలి సైకిల్ రావాలని నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యదాగౌడ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ కమ్మ సంఘం, నారా, నందమూరి అభిమానుల ఆధ్వర్యంలో మాధవనగర్ సాయిబాబా టెంపుల్‌లో దాసరి నాగేశ్వరరావు రావు, మండవ రామకృష్ణ ఆధ్వర్యంలో 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు రావాలని సాయిబాబాను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాధవ నగర్ నుండి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యదాగౌడ్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అని నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ మాధవనగర్ నుండి పులాంగ్ మీదుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, రాజ రాజేంద్ర చౌరస్తా, బస్టాండ్ రైల్వే ప్రాంతాల మీదుగా ఎన్టీఆర్ చౌరస్తా చేరుకొని, అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ సర్కిల్లో మానవహారంగా నిలబడి నిరసన కార్యక్రమం చేపట్టారు. అలాగే పలువురు న్యాయవాదులు ఈ కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం అధ్యక్షులు అప్పినేని లక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ ఏవీఎస్ నారాయణ, అప్పారావు ట్రెజరర్, వెలగపూడి కేశవరావు, నాయుడు ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్, నిజామాబాద్ రూరల్ ఇంచార్జ్ నాగేశ్వర్ రావు, జనరల్ సెక్రెటరీ రెంజార్ల సురేష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అనుబంధ సంఘ నాయకులు కోయెడి నర్సింలు, ప్రతాప్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘం అధ్యక్షులు బొబ్బ నర్సింహ, దంతాల ఆనంద్, ఫిరోజ్, అర్బన్ సీనియర్ నాయకులు అంబికా సత్యనారాయణ, శంకర్ ముదిరాజ్, లవంగ రాజు, తదితరులు పాల్గొన్నారు.

సవారిలో చెప్పిన విధంగానే జమాల్ జట్టి పండగను నిర్వహించాలి


మాట్లాడుతున్న సుదర్శన్ పటేల్

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలం పెంటాఖుర్దు గ్రామంలో కొలువుదీరిన మహాలక్ష్మీ సైనికుడు అయిన జమాల్ జట్టి పండగను జైన్ అబ్దుల్ సవారిలో చెప్పిన విధంగానే జరుపుకోవాలని గ్రామ పెద్దలు సుదర్శన్ పటేల్ సూచించారు. గురువారం గ్రామంలో ఆయన సమక్షంలో నిర్వహించిన సమావేశంలో గ్రామపెద్దలు, గ్రామస్తులు ఏకీభవిస్తూ గురువారం తీర్మానాలు చేశారు. గ్రామంలోని కొత్త మహాలక్ష్మీ మందిరాన్ని శ్రీలక్ష్మీ మందిరంగా పునర్నిర్మించడంతో మహాలక్ష్మీ పాత మహాలక్ష్మీ మందిరం వద్దనే వచ్చే సంవత్సరం నుంచి ఆనవాయితీగా జమాల్ జట్టి పండగను కొనసాగించనున్నట్టు స్పష్టం చేశారు. ఈ మార్పును జైన్ అబ్దుల్ సవారీలో సాక్షాత్తు జైన్ అబ్దుల్ చెప్పిన మాట ప్రకారం గ్రామంలో కులమతాలకు అతీతంగా జమాల్ జట్టి పండుగను జరుపుకోవాలని కోరారు. అప్పుడే గ్రామం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. ఇందుకు గ్రామప్రజలు సహకరించాలని కోరారు. సమావేశంలో గ్రామ పెద్దలు పట్ల లక్ష్మణ్ పటేల్, శివసాయిపటేల్, సాయిలు, అబ్బయ్య, రవిగౌడ్, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్, మల్కయ్య, గంగారం పటేల్, జయరాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

కంటతడి పెట్టించిన మట్టి కథ సినిమా

నవతెలంగాణ-ఆర్మూర్

మట్టి కథ సినిమా కంటతడి పెట్టించిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఆర్మూర్ పట్టణంలోని పీవీఆర్ సినిమా థియేటర్‌లో గురువారం మట్టికథ సినిమా షో ప్రదర్శించారు. హీరో అజయ్ వేద్ ఆర్మూర్ పట్టణానికి చెందినవాడు కావడంతో సినిమా చూడడానికి భారీగా ప్రేక్షకులు, ప్రధానంగా యువకులు పోటీపడ్డారు. హీరో అజయ్ వేద్‌తో పాటు సినిమా బృందం కూడా షోకు హాజరయ్యారు. పట్టణానికి చెందిన ప్రముఖులు సినిమా చూసి అజయ్ వేద్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. అద్వితీయమైన నటనతో మట్టికథకు అజయ్ ప్రాణం పోశాడనీ, ఎంతో గొప్పగా పాత్రలో జీవించాడని కొనియాడారు. హీరోగా, నటుడిగా తెలంగాణ సినిమా గర్వించదగ్గ స్థాయికి అజయ్ చేరుకోవాలని కాంక్షించారు. ఒక మంచి నటుడిగా ఎదాగలనే సంకల్పం అజయ్ కష్టపడ్డ తీరు తెరపై స్పష్టంగా కనిపించిందని అభిప్రాయపడ్డారు. మట్టితో మనిషికి ఉన్న అనుబంధాన్ని 'మట్టికథ'లో అద్భుతంగా డైరెక్టర్ పవన్ కడియాల చూపించారని అతిథులు కొనియాడారు.


మాట్లాడుతున్న మట్టి కథ హీరో అజయ్ వేద్

రైతుల వెన్నంటే సహకార సొసైటీ



నవతెలంగాణ-డిచ్‌పల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, ఎన్నో ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినా రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని ఇందల్‌వాయి సహకార సొసైటీ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం ఇందల్‌వాయి మండలంలోని ఇందల్‌వాయి సహకార సొసైటీలో రుణమాఫీ రైతులకు రుణమాఫీ పత్రాలతో పాటు, నూతన రైతులకు సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులు అవసరాలకు అనుగుణంగా నూతనంగా రుణాలు పంపిణీ చేపడుతున్నామని వివరించారు. రైతులందరికీ తప్పకుండా రుణమాఫీ వర్తిస్తుందని, సహకార సొసైటీలలో రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలు ప్రకటించిన కటఫ్ తేదీలోన తీసుకున్న రైతులకు ఈనెల చివరి వరకు తమ తమ ఖాతాల్లో జమ అవుతాయని, రుణమాఫీ కానీ రైతులు ఎవ్వరూ కూడా ఆందోళన చెందవద్దని సూచించారు. అనంతరం 29మంది రైతులకు నూతనంగా వ్యవసాయ రుణాలను అందజేశారు. సొసైటీ పరిధిలో ఉన్న గ్రామాలకు చెందిన రైతులు సొసైటీ కార్యాలయానికి వచ్చి రుణాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ కార్యదర్శి ఉప్పల్‌వాయి రతన్, డైరెక్టర్లు, పీఏసీఎస్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

పొగుట్టుకున్న ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-ఏర్గట్ల



బట్టాపూర్ గ్రామానికి చెందిన ధనుంజయ్ గౌడ్ గత కొన్ని రోజుల క్రితం అతని ఫోన్ పోగొట్టుకున్నాడు. దీనిపై ఏర్గట్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఎస్సై మచ్చేంధర్‌రెడ్డి కనిపెట్టి గురువారం ధనుంజయ్ గౌడ్‌కు అతని ఫోన్‌ను అప్పగించారు.

తపాలా పాలసీలు ప్రజలకు ఎంతోమేలు

నవతెలంగాణ-ధర్పల్లి

తపాలా పాలసీలు ప్రజలకు ఎంతోమేలుగా ఉంటాయని ఎంపీపీ నల్ల సారిక అన్నారు. పోస్టల్ పాలసీలపై గురువారం ధర్పల్లి ఎస్పీఎం నవీన్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి, తహసీల్దార్ మాలతి పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తపాలా సర్వీసులపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు చేపట్టినట్లయితే మంచి ఫలితాలు వస్తాయని, దీంతో పాటు వారు పొదుపుపై శ్రద్ధవహిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్పి రాజా నర్సగౌడ్, జీషాన్, సిరికొండ, ధర్పల్లి మండలాలకు చెందిన 13 పోస్టాఫీస్‌ల పోస్టుమాస్టర్లు నాయకులు గంగాదాస్ గుప్తా, నజీర్, లోలం గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హలో ముదిరాజ్... చలో కామారెడ్డి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

ముదిరాజ్ లు ఐక్యంగా ఉంటూ రాజ్యాధికారం సాధించే దిశగా ముందుకు సాగలానే సంకల్పంతో మండలం కేంద్రంలోని ముదిరాజ్ సంఘం చలో కామారెడ్డి అనే వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గొర్రె రాములు మాట్లాడుతూ ముదిరాజ్ లకు అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీ టికెట్ కేటాయించాలని కామారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ తలపెట్టిన ధర్మాయుద్ధం ర్యాలీ ఈ నెల 25 న కానిస్టేబుల్ కిష్టయ్య విగ్రహం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లాలని ముదిరాజ్ సంఘ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఆయా పార్టీల్లో కొనసాగుతున్న ముదిరాజ్ లు తమ హక్కుల కోసం గళం విప్పాలని కోరారు. ముదిరాజ్‌ల హక్కుల కోసం ఐక్యమత్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ ధర్మ యుద్ధం ర్యాలీకి జిల్లా వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ సంఘ సభ్యులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు నీలకంఠం, ఉప సర్పంచ్ కొండ విట్టల్, ఎల్లయ్య,శంకర్, లక్ష్మణ్,నాందేవ్,ఇస్తారు శంకర్ ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మద్యం సిట్టింగ్ నిర్వహించవద్దని బైండోవర్

నవతెలంగాణ-భిక్కనూర్


మాట్లాడుతున్న తహసీల్దార్

భిక్కనూర్ మండలంలోని దాబా హెూటల్లలో మద్యం సిట్టింగులు నిర్వహించవద్దని పలు హోటళ్ల నిర్వాహకులను ముందస్తుగా ఎక్సైజ్ శాఖ అధికారులు తహసీల్దార్ శివప్రసాద్ ముందు గురువారం బైండోవర్ నిర్వహించారు. హెూటళ్లలో మద్యం సిట్టింగ్ నిర్వహిస్తే కేసు నమోదు చేస్తామని, ముందస్తుగా బైండోవర్ నిర్వహించినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ వహీద్, దాబా హెూటల్ నిర్వాహకులు, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నేతల మాటలు మోసపూరితం

- బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం
- స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

తెలంగాణలో అమలవుతున్న పలు సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాలయని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం నసురుల్లాబాద్ మండలంలోని బొమ్మన్ దేవ్ పల్లి గ్రామంలో కోటి 6 కోట్ల 50 లక్షలతో చేపట్టిన గ్రామ రహదారి సిమెంట్ రోడ్లు, సొసైటీ గిడ్డంగి, ప్రాథమిక పాఠశాల నూతన భవనం ప్రారంభోత్సవం, డబుల్ బెడ్ రూముల ప్రారంభోత్సవం, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి ముఖీద్‌ను పిలిచి గ్రామ సమాచారం ఉందా అని ప్రశ్నించారు. పాఠశాల, వైద్య, సమాచారం లేక పోవడంతో గ్రామ కార్యదర్శిపై అసహనం వ్యక్తం చేశారు. వైద్య, కరెంట్, వ్యవసాయ శాఖ ఇతర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ గ్రామానికి స్పీకర్ వస్తున్నాడు అంటే గ్రామ సమాచారం లేకుండానే అధికారులు వస్తున్నారు. పూర్తి స్థాయిలో సమాచారంతో రావాలని ఆదేశించారు. మరో సారి ఇలా జరగవద్దని సూచించారు. ఈ సందర్భంగా


మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి..


అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

స్పీకర్ మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో ఆసరా పించన్లు, వృదాప్య, వికలాంగులు, ఒంటరి మహిళా పించన్లు, ఆడపడుచులకు కళ్యాణలక్ష్మీ, మైనార్టీలకు షాదీముబారక్, వ్యవసాయ పెట్టుబడులకు రైతులకు రైతుబంధు, రైతుబీమా, ఆసుపత్రిలో కాన్పు చేయించుకున్న మహిళలకు కేసీఆర్ కిట్టు, దళితుల అభివృద్ధికి దళితబంధు, కులవృత్తులకు చేయూతను అందిస్తున్నారని తెలిపారు. గురుకుల విద్య , వ్యవసాయరంగ ఇలా అనేక సంక్షేమ ఫలాలను అర్హులకు అందిస్తున్నారని చెప్పారు. వివిధ కులాలకు లక్ష వరకు ఆర్థిక సహాయం అందించి చేయూత అందించేందుకు కృషి చేస్తామన్నారు. బొమ్మన్ దేవ్ పల్లి గ్రామ అభివృద్ధికి ఈ నాలుగు సంవత్సరల్లో 16 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్టు తెలిపారు. అభివృద్ధి చెయ్యడం తమ వంతు అని, ఆదరించడం మీ వంతు అని ప్రజలకు సూచించారు.

కాంగ్రెస్ నేతల గ్యారంటీ స్కిం తో మోసపోకండి

మండల పార్టీ అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వారి కల్లబొల్లి మాటలను నమ్మి మోసపోవద్దని, ప్రజలను మోసం చేసేందుకు ఆరు గ్యారంటీ స్కీంలను ప్రకటించడం సిగ్గుగా ఉందన్నారు. ఇప్పుడొచ్చి మరోసారి అవకాశం ఇవ్వడంటూ అడగడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల స్టంట్‌గా ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ స్కీంలను తీసుకొచ్చిందని, ప్రజలు నమ్మితే నట్టేట ముంచుతారన్నారు. నాలుగు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అక్కడ చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు. వారు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆరు గ్యారంటీ స్కీంలను ఎందుకు అమలు చేయడంలేదో చెప్పాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాల్య విఠల్, మండల పార్టీ అధ్యక్షుడు పేర్క శ్రీనివాస్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మజీద్, జడ్పీటిసి జాన్సుబాయి ప్రతప్ సింగ్, సొసైటీ అధ్యక్షులు గంగారాం, మారుతి పటేల్, దివిటీ శ్రీనివాస్ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసి నారాయణ రెడ్డి,సాయిలు యాదవ్, రవీందర్ రెడ్డి, బానుగౌడ్, పవన్ గౌడ్, అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండలంలోని అంబరిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సరికొండ లింగారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయాలని సూచించడంతో నాయకులతో కలిసి గురువారం రూ.50 వేల ఆర్థిక సాయం అందజేసినట్టు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గండ్ర మధుసూదన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తీగల తిర్మల్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచాల శేఖర్ రావులపల్లి నర్సారెడ్డి,విండో చైర్మన్ కోడిప్యాక తిరుపతి గౌడ్, నాయకులు మెరుగు రమణారెడ్డి,నల్లపు శ్రీనివాస్,కానుగంటి నాగరాజు,కడారి రమేష్, బొమ్మెర శ్రీనివాస్, చిట్యాల రాజిరెడ్డి,సలీం,జనార్ధన్ రెడ్డి, మన్నె సాయిరెడ్డి,కూర నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జోహార్ కొండా లక్ష్మణ్ బాపూజీ


నివాళి అర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్‌టౌన్

స్వతంత్ర సమరయోధులు, ప్రజా స్ఫూర్తి ప్రదాత చేనేత కుల భాంధవ్యాలు ఆచార్య కొండా లక్ష్మణ బాపూజీ వర్ధంతి సందర్భంగా బాపూజీ స్ఫూర్తిని స్మరిస్తూ బోధన్ పట్టణంలో తట్టికోట్ పద్మశాలి భవనంలో పట్టణ అధ్యక్షుడు గంగుల దేవిదాస్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గంగుల దేవిదాస్, నియోజకవర్గ ప్రధానకార్యదర్శి లోకం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బొడ్డు సురేష్, కౌన్సిలర్ మాసిని వినోద్, గంగుల దినేష్, కుల పెద్దలు సురేష్, గంగుల సంతోష్, మారుతి, సతీష్, భాస్కర్, పండరి, రవీందర్, నిగ్గ సాయిలు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన కుమ్మరి రామవ్వ అనారోగ్యంతో మృతిచెందగా.. గురువారం కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దికుంట నరసాగౌడ్ స్పందించి బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం, రూ 2000 నగదును అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి ప్రవీణ్, నరసారెడ్డి, చిన్న రాజు గజ్జల, నారాయణ, తోట లింగం, కుమ్మరి శంకర్, బొజ్జ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేయాలి

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని తీర్మాన్‌పల్లి గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలతో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గురువారం సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా సురేందర్‌ను అధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బొలిపెల్లి మహేందర్ రెడ్డి, జెడ్పిటిసి నర్సింలు, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మోహినుద్దీన్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయక్, బుచ్చన్న , కమలాకర్ రావు , భూంరెడ్డి, భాస్కర్, అశోక్ రెడ్డి, బీరయ్య రాజేందర్ రమేష్, సాయ గౌడ్, రామ్ రెడ్డి , శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నంది అవార్డు గ్రహీత కు సన్మానం


గోపాల్‌గౌడ్‌కు సన్మానం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణం చెందిన చుక్క గోపాల్ గౌడ్ ఉత్తమ ఆర్టిస్ట్‌గా గోల్డెన్ నంది అవార్డు పొందడంతో గురువారం స్థానిక గౌడ సంఘ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి గౌడ సంఘ అధ్యక్షులు బాలకిషన్ గౌడ్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ వేణుగోడు శ్యాం గౌడ్ సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని తొమ్మిదో వార్డ్ లో మహిళా కౌన్సిలర్ విజయలక్ష్మి తిరుపతి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ సి సి రోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. అనంతరం మహిళా కౌన్సిలర్ గాదె విజయలక్ష్మి తిరుపతి మాట్లాడుతూ పిట్ల పరంధాములు ఇంటి నుండి ఖాదర్ ఇంటి వరకు ఈ సిసి రోడ్డు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ తొమ్మిదో వార్డులో ఇప్పటివరకు 72 లక్షల రూపాయలతో మురికి కాలువలు సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మరికొన్ని నిధులు అందజేస్తామని 9వ వార్డును ఇంకా అభివృద్ధి చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నునుగొండ శ్రీనివాస్, వార్డ్ కౌన్సిలర్లు అల్లం శ్రీనివాస్, జంగం నీలకంఠం, ఎరుకల సాయిలు, సర్పంచ్ తిమ్మాపూర్ మామిడి దామోదర్, నాగం సాయిబాబా, ఖాదర్, బాబర్ తో పాటు వార్డు కు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

సోయాపంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్, డోంగ్లి, మండలాల్లోని పలు గ్రామాలను వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తలు పర్యటించి సోయా పంటను పరిశీలించారు. మద్నూర్ మండలంలోని పెద్ద తడగుర్ , కొడ్చిరా, గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో సోయాబీన్ పంటలను ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్. ఏ . అనిల్ రెడ్డి పరిశీలించి రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. సోయాబీన్ పంటలో ప్రధానంగా కాండపు ఈగ అధిక మొత్తంలో పంటకు హాని కలిగించి


పంటను పరిశీలిస్తున్న అధికారులు, శాస్త్రవేత్తలు

కాండంలోని పదార్థం అన్నిటినీ తిని వేయడం వలన మొక్క వడిలి పోయి చనిపోతున్నట్టు గుర్తించారు. దీని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పిచికారి చేయాల్సిన మందుల వివరాలను రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద వ్యవసాయ శాఖ ఏడిఏ నూతన్ కుమార్, డాక్టర్ రేవంత్, శాస్త్రవేత్త మండల ఏవో రాజు, మద్నూర్ మార్కెటింగ్ చైర్మన్ సంగమేశ్వర్, ఏఈఓ లు సతీష్, అనీల్, సంయుక్త, శ్రీ లేఖ , ప్రియాంక ,బాజన్న , తడగుర్, కొడ్చిర, డోంగ్లి, మద్నూర్, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

నవతెలంగాణ-పిట్లం

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు శివకుమార్ , రోహిత్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలతో పాటు పలు కాలనీలలో ఆంటీ లార్వల్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కీటక జననిత వ్యాధులు ప్రబలే ఆకాశమున్నందున ముందస్తు చర్యలలో భాగంగా ఇంటి, పరిసరాలను సందర్శించి సర్వే చేపడుతున్నట్టు తెలిపారు. గృహ సందర్శనలు , జ్వరము కేసులు నమోదు చేస్తూ అవసరమున్న చోట రక్త నమూనాలు సేకరిస్తున్నట్టు తెలిపారు. దోమలు అభివృద్ధి కాకుండా ప్రజలు ఎవరికివారు గృహాలలో పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. మలేరియా , ఫైలేరియా , మెదడువాపు , చికెన్ గున్యా లాంటి వ్యాధులను అరికట్టుటకు నీటి నిల్వలు లేకుండా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. నీటి నిల్వలలో ఆయిల్ బాల్స్ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సిబ్బంది దస్థిరాం, సిహెచ్ సిబ్బంది భూమయ్య, రాజేశ్వరి, ఎంపిహెచ్ఈఓ యశోద, బీపీహెచ్ఎస్ ఎమ్మెల్


పరిసరాల్లో స్ప్రే చేయిస్తున్న అధికారులు

హెచ్‌పి హరికృష్ణ, మారుతి, అర్జున్, బ్రహ్మం, ఐఆర్సీఎస్ వైస్ చైర్మన్ రాజు , పంచాయతీ సెక్రెటరీ యాదగిరి పాల్గొన్నారు.

నెమలి ఈకలతో వినాయకుడి ప్రతిమ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ మండలం కళ్యాపూర్ ఆలయంలో నెమలి ఈకలతో ప్రత్యేకంగా వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. గత ఆరు సంవత్సరాల నుంచి ఒక్కొక్క ప్రత్యేకతతో విగ్రహ ప్రతిష్ఠాపన చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం 6 నెమలి ఈకలతో విగ్రహ ప్రతిష్ఠాపన చేసినట్లు స్థానిక యువత పేర్కొన్నారు.


నెమలి ఈకల ప్రతిమ

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం


ప్రధానోపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ మండలం నీలా జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించిన ఎల్లెపు శంకర్‌ను మండలంలోని కందకుర్తి, పేపర్ మిల్, ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ కరీం, డి .గంగాధర్, లో శాలువా కప్పి ఘన సన్మానం నిర్వహించారు. గతంలో ఎల్లేపు శంకర్ పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడిగా ఉపాధ్యాయులకు ఎన్నో సేవలను అందించాడని, ఆయన రెంజల్ మండలానికి రావడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గడ్డం స్వప్న రామచందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాఘవేందర్, ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ కరీం, డి. గంగాధర్, పి ఆర్ టి యు మండల అధ్యక్ష కార్యదర్శులు సోమలింగం గౌడ్ ,సాయి రెడ్డి, తాడి బిలోలి ప్రధానోపాధ్యాయురాలు రేఖ, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగాల్లో, రాజకీయాల్లో మున్నూరు కాపులు ఎదగాలి

- సింహగర్జనలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య

నవతెలంగాణ-బిచ్కుంద

వ్యవసాయంపై ఆధారపడిన మున్నూరు కాపులు విద్యా, ఉద్యోగాల్లో, రాజకీయాల్లో రాణించి మున్నూరు కాపు కులస్తుల ఎదుగుదలకు తోడుగా నిలవాలని అందరూ సమిష్టి కృషితో ముందుకు సాగాలని రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ అన్నారు. బిచ్కుంద మండల కేంద్రంలోని బండయప్ప కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జుక్కల్ నియోజకవర్గ స్థాయి మున్నూరు కాపు సింహ గర్జన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా బిచ్కుంద మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బిచ్కుంద బస్టాండ్ ముందర సీనియర్ నాయకులు స్వర్గీయ నాల్చార్ శ్రీహరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభా ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కాసుల బాలరాజు మాట్లాడుతూ మున్నూరు కాపులు అన్ని రంగాల్లో అనిచివేతకు గురవుతున్నారని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో ప్రత్యేక స్థానం కల్పించి ఆదుకోవాలని అన్నారు. అతి త్వరలో బాన్సువాడ డివిజన్ స్థాయిలో మున్నూరు కాపుల సమావేశం ఏర్పాటు చేస్తానని అన్నారు.


మాట్లాడుతున్న దేవయ్య

రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ ప్రభుత్వాలు తమను ఓటు బ్యాంకుగా వాడుకొని తర్వాత పట్టించుకోవడం లేదని ప్రతి గ్రామంలో కుల సంఘాల సమావేశమై కార్పొరేషన్ ఏర్పాటుకు తీర్మానాలు చేయాలని మున్నూరు కాపు కులస్తులందరూ ఏకతాటిపై వచ్చి తమ డిమాండ్ల సాధనకై కృషి చేయాలని ముఖ్య అతిథులు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అపెక్స్ కమిటీ అధ్యక్షులు పుటం పురుషోత్తమరావు పటేల్, మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మామిళ్ళ అంజయ్య, మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ, తెలంగాణ మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఆకులలలిత, జుక్కల్ నియోజకవర్గం మండల గ్రామస్థాయి అధ్యక్షులు గడ్డం అరవింద్, అస్పత్ వార్ వినోద్, గుండా మొదలయ్యే, సారంగలవార్ గంగారాం, నరహరి, శ్రీహరి రాజు, బొల్లి గంగాధర్,

సింహ గర్జనకు తరలిన కాపులు


మద్నూర్ : బిచ్కుంద మండల కేంద్రంలోని బండయ్యప్ప ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సింహ గర్జన కార్యక్రమానికి మద్నూర్ మండలం నుండి మున్నూరు కాపులు పెద్దఎత్తున గురువారం తరలివెళ్లారు. మద్నూర్ మండల కేంద్రంతో పాటు హెచ్ కెలూరు, పెద్ద తడగూర్, అంతాపూర్ ,డోంగ్లి ,లచ్చన్, పెద్ద షాక్కరగా, తదితర గ్రామాల నుండి మున్నూరు కాపులు తరలివెళ్లారు. తరలిన వారిలో మద్నూర్ మండల మున్నూరు కాపుల సంఘం అధ్యక్షులు సారంగుల వార్ గంగారం, మద్నూర్ గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ విజయ్, జనరల్ సెక్రెటరీ ఎస్ హనుమాన్లు, ఉపాధ్యక్షులు కర్ల సాయిలు, అనుము వార్ హనుమాన్లు తదితరులు పెద్దఎత్తున తరలివెళ్లారు.

రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్తాం

డాక్టర్ నిజ్జన రమేష్ ముదిరాజ్

నవతెలంగాణ-లింగంపేట్

రానున్న ఎన్నికల్లో ముదిరాజులకు సముచిత స్థానం కల్పించకుంటే ఓట్లతో తగిన గుణపాఠం చెప్తామని ముదిరాజులను మోసం చేసిన పార్టీలను ఓట్లతో బొంద పెడతామని డాక్టర్ నిజ్జన రమేష్ ముదిరాజ్ పాలకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లింగంపేట మండల కేంద్రంలోని శబరి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం కుల దైవమైన పెద్దమాలయం వద్ద ధర్మయుద్ధం గోడపత్రులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజులకు సీట్లు ఇవ్వకుండా మోసం చేస్తున్నాయని అందుకు ముదిరాజులు అడుగు ముందుకు వేసి గుణపాఠం చెప్పే విధంగా కామారెడ్డిలో



నిర్వహించే ధర్మయుద్ధం ర్యాలీకి ప్రతి ముదిరాజ్ స్వచ్ఛందంగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు న్యాయవాది దేవుని సూర్య ప్రకాష్, జిల్లా నాయకులు రాజారాం బాలరాజ్, లింగంపేట్ గ్రామ శబరి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాజారాం బాలయ్య, ఉపాధ్యక్షులు బొల్లారం క్రాంతి కుమార్, శబరి ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు మండల గౌరవ అధ్యక్షులు దురిశెట్టి అశోక్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు దాసరి సాయికుమార్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మండపాల వద్ద అన్నదానం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట మండల కేంద్రంలోని నాయకునిగల్లిలో గల అభయాంజనేయ ఆలయంలో వినాయకుని మండపం వద్ద గురువారం దాసరి రజిని-సాయికుమార్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో దాసరి అల్లూరి, దాసరి రమేష్, భాను ప్రసాద్, దీపక్, అరవింద్, నర్సింలు ,ప్రశాంత్, నరేష్, లక్ష్మయ్య పాల్గొన్నారు.


లింగంపేట్‌లో..

గాంధారి : గాంధారి మండల కేంద్రంలోని రామ్ దాల్, శ్రీరామ్ యూత్ గణేష్ మండపాల వద్ద గురువారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు


గాంధారిలో

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కేజిబివి విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయానికి చెందిన నలుగురు విద్యార్థినిలు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనట్లు గురువారం పాఠశాల ప్రత్యేక అధికారిని గరిగే భవాని తెలిపారు. ఈ పోటీలకు ఎంపికైన లలిత, నవ్య, నిశిక, వర్షిని వీరు వరంగల్‌లో నిర్వహించే తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్స్ పోటీలలో జిల్లాకు ప్రాతినిధ్యం నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయురాలు స్రవంతి, అధ్యాపక బృందం అభినందించారు.



ఎంపికైన కేజీబీవీ విద్యార్థులు

పేదల పెన్నిధి.. సీఎంఆర్ఎఫ్

- ఎంపీపీ నల్ల సారిక

నవతెలంగాణ-ధర్పల్లి

ముఖ్యమంత్రి సహాయనిధి అనేది పేదలకు వరంగా మారిందని ఎంపీపీ నల్ల సారిక అన్నారు. గురువారం ఆమె తన ఛాంబర్లో గంగయ్య, పెద్ద రాజారెడ్డి, వినోద్, లత, గంగారాం అనే లబ్దిదారులకు లక్ష 35 వేల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్నివర్గాలకు ప్రతి యేటా కోట్ల రూపాయలతో పేదలకు ఆరోగ్య విషయంలో ఆదుకుంటుందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్, ఎంపీపీ నల్ల సారికకు ధన్యవాదాలు తెలిపారు.



సీఎం రిలీఫ్ చెక్కులు అందజేస్తున్న ఎంపీపీ

యూనియన్‌లను చర్చలకు పిలవాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టే చర్యలు అధికారులు మానుకోవాలని తక్షణమే సమ్మెలో ఉన్న యూనియన్ నాయకులను చర్చలకు పిలవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. అంగన్వాడి సమ్మెలో పెట్టిన డిమాండ్‌లు అత్యంత న్యాయమైనవని, తక్షణమే ప్రభుత్వం సమ్మెలో ఉన్న యూనియన్‌లను చర్చలకు పిలవాలని, జిల్లా అధికారులు దగ్గరుండి అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగల గొట్టే చర్యలు మానుకోవాలని అన్నారు. అంగన్వాడీ సిబ్బంది లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో పేదల కుటుంబాలకు చెందిన పిల్లలకు సరైన పౌష్టికాహారం అందదని, ఇప్పటికే పెద్ద పిల్లలు రక్తహీనతతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అదనపు పనులు కూడా ప్రభుత్వం పెద్దఎత్తున అప్పగిస్తుందని, ఇంత పనిచేస్తున్న అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, కనీస వేతనం రూ.26 వేలు అడగడం తక్కువేనని అన్నారు. ఇతర రాష్ట్రాలలో అమలయ్యే అనేక సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. అంగన్వాడి సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపి, సమ్మెలో ఉన్న యూనియన్‌లను చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. సమ్మె విచ్ఛిన్నానికి ప్రభుత్వం జిల్లా అధికారులు సంబంధిత శాఖ అధికారులు పాల్పడ వద్దని, చేతనైతే వారి సమస్యలపై ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని అన్నారు. మూసి ఉన్న అంగన్వాడీ కేంద్రాలను దగ్గరుండి తాళాలు పగల గొట్టే చర్యలు మానుకోవాలని అన్నారు. గత 11 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ సమస్యలపై సమ్మెలో ఉన్న యూనియన్‌లను చర్చలకు పిలవాలని, లేని యెడల సమ్మెని లబ్దిదారులతో మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమ్మెలో ప్రభుత్వం ముందుంచిన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని అన్నారు. సమ్మె పట్ల ఇదే వైఖరిని ప్రభుత్వం ప్రదర్శిస్తే లబ్దిదారులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సునీత, జరీనా, సరిత, సునీత, శివ రాజమ్మ, సుజాత, రాధికా, స్వప్న, విజయ, రేణుక, సందీప, గోదావరి, సందీప, స్రవంతి, రాణి తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న నూర్జహాన్

23న క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి 42వ సబ్ జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ బాలుర బాలికల ప్రభుత్వ క్రీడాకారుల ఎంపిక ఈనెల 23న ఉదయం పది గంటలకు మామిడిపల్లి హైస్కూల్‌లో ఉంటుందని జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు మానస గణేష్ ప్రధాన కార్యదర్శి శ్యామ్ గురువారం తెలిపారు. ఈ టోర్నమెంట్‌కు ఉమ్మడి నిజామాబాద్ (కామారెడ్డి, నిజామాబాద్) జిల్లాల క్రీడాకారులు పాల్గొనవచ్చునని పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులు 02.01.2008 తేదీ తర్వాత జన్మించిన వారు అర్హులని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 30-09-2023వతేదీ నుండి 02-10-2023వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లా అలఫోర్స్ నరేంద్ర హై స్కూల్ ఆర్మూర్లో జరిగే 42వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలుర, బాలికల బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో పాల్గొంటారని వివరించారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్‌కార్డు తీసుకొని రావాలని సూచించారు. కోశాధికారి రాజేశ్వర్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు భారతికి రిపోర్టు చేయాలని తెలిపారు.

ఫీజు దీక్షను విజయవంతం చేయండి

- ఎస్ఎఫ్ఐ నాయకుల పిలుపు



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఫీజు దీక్షను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 22న నిర్వహించే ఫీజు దీక్షను విజయవంతం చేయాలని కోరుతూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోడ అనిల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయితే విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్లు సకాలంలో విడుదల అవుతాయని విద్యార్థి లోకం కలలు కందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా 5177 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్లు విడుదల చేయకపోవడం విడ్డూరమని అన్నారు. అదేవిధంగా సంక్షేమ హాస్టల్లో సమస్యలను పరిష్కరించాలన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయానికి 200 కోట్ల నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దీక్షకు మేధావులు, విద్యాసంస్థ అధినేతలు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విఘ్నేష్, నగర అధ్యక్ష కార్యదర్శులు విశాల్, మహేష్, నాయకులు సందీప్, శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెకు మద్దతు



మద్దతు తెలుపుతున్న బీజేపీ నాయకులు

నవతెలంగాణ-బాల్కొండ

గత 11 రోజులుగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్, ఆయాలు చేస్తున్న సమ్మెకు మద్దతుగా బాల్కొండ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ తరుపున సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి నాగులపల్లి రాజేశ్వర్ మాట్లాడుతూ అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి నుండి ఎం.ఎల్.ఏల జీతాలు పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధ ఉదయం లేచిన నుంచి అనునిత్యం కష్టపడే అంగన్వాడీల పట్ల లేదన్నారు. దేశంలో మహిళల అభ్యున్నతికి మహిళా రిజర్వేషన్ కల్పిస్తే తెలంగాణలో సుమారు 70వేల మంది అంగన్వాడీలను రోడ్డున నిలబెట్టిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. అంగన్వాడీలకు భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు జరిగితే అంగన్వాడీల సమస్యలను పూర్తిగా నెరవేర్చుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అంబటి నవీన్, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు తోట చిన్నయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఆరెపల్లి నర్సయ్య, జక్కం శ్రీకాంత్, కద్దల్ రాజేశ్వర్, కన్నారెడ్డి, చేపూర్ గంగాధర్, వడ్ల రాజేశ్వర్, గౌరు శివానంద్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయం వద్ద గురువారం నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చిత్రపటానికి మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, సెర్ప్ సిబ్బంది పాలాభిషేకం చేశారు. పార్లమెంటులో మహిళా బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా ఇందుకు కృషి చేసిన కల్వకుంట్ల కవితకు ధన్యవాదాలు తెలుపుతూ మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, సెర్ప్ సిబ్బంది కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల ఎపిఎం, సెర్ప్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుంట గంగారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దేశంలోని 29 రాష్ట్రాలలో ఉన్న అన్ని ప్రధాన రాజకీయ పార్టీలతో ప్రత్యక్షంగా మాట్లాడి అందరిని ఒప్పించి మహిళా బిల్లుకు సన్నద్ధం చేశారని అన్నారు. ఢిల్లీ కేంద్రంగా పలుమార్లు దీక్ష చేసి మహిళా బిల్లును ఆమోదించక తప్పని అనివార్య పరిస్థితిని సష్టించారని గంగారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు లావణ్య, కార్యదర్శి రోజా రాణి, కోశాధికారి నస్రిన్, ఉపాధ్యక్షురాలు గంగజమున, సహకార్యదర్శి లక్ష్మి, సెర్ప్ సిబ్బంది మురళి, రవికుమార్, శ్రీనివాస్, భాగ్యలక్ష్మి నవీన్, అలేఖ్య, పిరియా, ధనలక్ష్మి, అనసూయ, 14 గ్రామాల నుంచి 29 గ్రామ సమాఖ్యల ప్రతినిధులు, విఓఏలు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ చిత్రపటానికి పాలాభిషేకం

అభివృద్ధిని గుర్తు చేస్తూ ఓట్లు అడగాలి

- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్ర రోడ్లు భవనాల, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ ఓట్లు అడగాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్ అన్నారు. గురువారం మండలంలోని ఉప్లూర్‌లో గడప గడపకు బిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ కార్యక్రమాలు, మంత్రి ప్రశాంత్‌రెడ్డి గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి, ప్రశాంత్ రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత తొమ్మిది సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలను ఓటర్లకు అందజేస్తూ, మూడోసారి బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యేగా మంత్రి ప్రశాంత్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డితో కలిసి దేవేందర్ మాట్లాడారు. బిఆర్ఎస్ కార్యకర్తలు సగర్వంగా చెప్పుకోదగ్గ అభివృద్ధి కార్యక్రమాలు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అందించారన్నారు. ఈ అభివృద్ధిని కార్యకర్తలు గ్రామంలో ప్రజలకు గుర్తు చేస్తూ ఓట్లు అడగాలని సూచించారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు చెప్పే కల్లిబొల్లి మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. మంత్రి అందించిన అభివృద్ధిని నిరంతరం ప్రజల్లో వివరిస్తూ పోతే ప్రతిపక్ష నాయకులకు ప్రజలే తగిన రీతిలో సమాధానం చెబుతారన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పిప్పెర అనిల్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అవారి మురళి, నాయకులు బద్దం భాస్కర్ రెడ్డి, ఎనెడ్ల రవీందర్, యాళ్ల అశోక్, ఉట్నూర్ రవి గౌడ్, అవారి గంగారెడ్డి, బైండ్ల శ్రీనివాస్, అజారుద్దీన్, బూత్ కమిటీ ఇంచార్జిలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



గడపగడపకూ బీఆర్ఎస్‌లో నాయకులు

ఆర్థిక సహాయం చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర గుండ్ల పద్మకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేసిన ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. అనారోగ్యంతో ఎర్ర గుండ్ల పద్మ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంది. వైద్య ఖర్చుల నిమిత్తం మంత్రి ప్రశాంత్‌రెడ్డి ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంది. ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.40వేల ఆర్థిక సహాయం చెక్కును మంజూరు చేసింది. గురువారం ఆ చెక్కును మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారు ఎర్ర గుండ్ల పద్మ ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. లబ్ధిదారు పద్మ మాట్లాడుతూ ఆర్థిక సహాయం చెక్కులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పెండె ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుస్సాపురం జీవన్, సింగిల్‌విండో డైరెక్టర్ బుస్సాపురం నవీన్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

27 చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కంఠేశ్వర్

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలపై సెప్టెంబర్ 21న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని నిజామాబాద్ జిల్లా జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని 34 రోజులు సమ్మె చేస్తే రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి మోసం చేయడంతో తిరిగి గ్రామపంచాయతీ ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేయాలని చెప్పి రాష్ట్ర జేఏసీ నాయకులు పిలుపునిచ్చారని తెలియజేశారు. జిల్లా జేఏసీ సమావేశం అనంతరం పాత్రికేయుల సమావేశం నిర్వహించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి దాస్ మాట్లాడుతూ, పంచాయతీ కార్మికుల వేతనాలు గురించి పర్మినెంట్ చేయాలని, కారోబార్లకు ప్రత్యేక హోదా కల్పించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ఉద్యోగ కార్మికులందరికీ పిఎఫ్, ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అనేక డిమాండ్లతో 2023 సెప్టెంబర్ 27న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జేఏసీ పిలుపులో భాగంగా నిర్వహిస్తున్నామని, గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గోవర్ధన్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నూర్జహాన్

ఆర్థిక సహాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-ఏర్గట్ల

తడపాకల్ గ్రామానికి చెందిన మంగళి సాయన్నకు కొంత కాలం క్రితం కాలుకు తీవ్ర గాయమై ఆపరేషన్ జరగడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్‌రెడ్డి స్పందించి వైద్య ఖర్చుల కోసం సాయన్నకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం పంపించారు. కాంగ్రెస్ నాయకులు దాసరి సాయన్న, రాజు, అన్వేష్, అయిండ్ల శ్రీకాంత్, గణేష్, శ్రీనివాస్, మధు, రాకేష్, సాయన్న, శ్రీకాంత్, రుతీఫ్, అనిల్ అందజేశారు.

ప్రజల జీవితాలలో వెలుగు నింపేందుకే కాంగ్రెస్ డిక్లరేషన్

- పలు గ్రామాల్లో గడప గడపకూ కాంగ్రెస్ పల్లె పల్లెకూ భూపతిరెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ప్రజల జీవితాలలో వెలుగు నింపేందుకే కాంగ్రెస్ డిక్లరేషన్ ప్రకటించిందని మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి అన్నారు. గురువారం గడపగడపకూ కాంగ్రెస్ పల్లె పల్లెకూ భూపతిరెడ్డి కార్యక్రమాన్ని మండలంలోని సికింద్రాపూర్, జక్రాన్‌పల్లి, మాదాపూర్, పుప్పాలపల్లి, గన్యాతాండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌ను వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి సికింద్రాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామాలలోని పలువురి మహిళలకు కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డుల గురించి వివరిస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల ఆకాంక్షలు అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ రైతులు దగా పడ్డారని పేర్కొన్నారు. కాంగ్రెసు అధికారంలోకి వచ్చి వ్యవసాయానికి పూర్వ వైభవం తెస్తుందని మహిళలకు తెలియజేశారు. రైతులు రాజులు చేయడమే మా లక్ష్యమని రాహుల్ గాంధీతోని సాధ్యమని పేర్కొన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని పేర్కొన్నారు. నిరుద్యోగులకు నెలకు 4000 రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఐదు లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స అందజేయనున్నామన్నారు. వృద్ధులకు, వితంతులకు 4000 రూపాయల పెన్షన్ అందిస్తామని తెలియజేశారు. ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల రూపాయల సహాయం అందిస్తామన్నారు. అమరుల తల్లిదండ్రులకు 25000 రూపాయల పెన్షన్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామన్నారు. వెనుకబడిన వర్గాల విద్యార్థులందరికీ ఫీజు రియంబర్స్‌మెంట్ అందజేస్తామన్నారు. 18 సంవత్సరాలు పైబడిన విద్యార్థినిలకు ఎలక్ట్రిక్ స్కూటీ ఇవ్వనున్నామన్నారు. రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు 15000 సహాయం అందజేస్తామన్నారు. భూమిలేని నిరుపేదలకు ప్రతి ఏడాది 12వేల రూపాయల సహాయం అందిస్తామన్నారు. ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. వరికి గిట్టుబాటు ద్వారా క్వింటాలకు 2000 రూపాయలు అందజేస్తామన్నారు. పోడు భూమి రైతులకు పట్టాలు అందిస్తామని వివరించారు. ధరణి రద్దు చేస్తామని తెలియజేశారు. గడపగడపకి కాంగ్రెస్ పల్లెపల్లెకి భూపతిరెడ్డి కార్యక్రమంలో భాగంగా మొన్న జరిగిన 17వ తారీకు రోజున తుక్కుగూడలో జరిగిన విజయభేరి సభలో సోనియా గాంధీ 6 డిక్లరేషన్‌లను గ్యారెంటీ కార్డుగా ముద్రించి వాటిని ప్రజల వద్దకు తీసుకెళ్లి వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, యువజన విభాగం అధ్యక్షులు సోప్పరి వినోద్, వసంతరావు, రామచంద్రరెడ్డి, అరుణ్, అక్బర్‌బాయ్, రహమద్, బాలయ్య, కుడల గంగారామ్, పీర్‌సింగ్, రాజేష్, ప్రణయ్, వంశీ, సుధీర్, అనిల్, రాజు, రోహిత్, మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ డిక్లరేషన్‌ను వివరిస్తున్న భూపతిరెడ్డి

మహిళా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- సొసైటీ చైర్మన్ రేగుంట దేవేందర్
- మండల మహిళా సమాఖ్య మహాజనసభ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనతోనే మహిళా సంక్షేమ పథకాలు విస్తతంగా అమలవుతున్నాయని కమ్మర్‌పల్లి సొసైటీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన మండల మహిళా సమాఖ్య వార్షిక మహాజన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. గతంలో మహిళలకు 5 లక్షలలోపే రుణాలు ఇచ్చేవారని ప్రస్తుతం 20 లక్షల వరకు రుణాలు ఇస్తున్నారన్నారు. రుణాలకు సంబంధించి వడ్డీ రాయితీ కూడా ఈ మధ్యనే విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రతి ఇంట్లో ఆడపిల్లలను కనాలంటేనే భయపడే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి మేనమామ పాత్ర పోషిస్తూ రూ.లక్ష 116 కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ కింద అందించడంతో భరోసా వచ్చిందన్నారు. మహిళలు తాగునీటి కోసం అర్ధరాత్రి రోడ్డుపై తిరగాల్సి వచ్చేదని, ప్రస్తుతం మిషన్ భగీరథతో మంచినీరు ఇంటింటికి అందుతుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఇతరత్రా ఎలాంటి పథకాలైన మహిళల పేరుమీదనే రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. మహిళలకు ఏ రాష్ట్రంలో లేని విధంగా పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సేవలను మహిళలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారన్నారు. మహిళల మద్దతుతోనే గత రెండు ఎన్నికల్లో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి జిల్లాలోనే అత్యధిక మెజారిటీ సాధించారని గుర్తు చేశారు. ఏపీఎం కుంట గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ.. కమ్మర్‌పల్లి మండల సమాఖ్య ఆదర్శ మహిళా సమాఖ్యగా ఎన్నికైందని తెలిపారు. సమాఖ్యకు రూ.71లక్షల సామాజిక పెట్టుబడి కింద ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వగా, దానిని రూ.కోటి 73 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు లావణ్య, కార్యదర్శి రోజారాణి, కోశాధికారి నస్రిన్, ఉపాధ్యక్షురాలు గంగజమున, సహకారదర్శి లక్ష్మి, సీసీలు మురళి, రవికుమార్, శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, నవీన్, అలేఖ్య, పిరియా, ధనలక్ష్మి, అనసూయ, 14 గ్రామాల నుండి 29 గ్రామ సమాఖ్యల ప్రతినిధులు, విఓఏలు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దేవేందర్

నేడు మండలంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పర్యటన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోనసముందర్, నర్సాపూర్, ఇనాయత్‌నగర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొంటారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్ గురువారం ప్రకటనలో తెలిపారు. కొనసముందర్ గ్రామంలో రూ.కోటి 50లక్షలతో కొన సముంధర్ నుండి శుక్రవారం దేవి ఆలయం వరకు రోడ్డు, రూ. కోటి 30 లక్షలతో శుక్రవారం దేవి ఆలయం వద్ద మైనర్ బ్రిడ్జ్, రూ.60లక్షలతో కొనసముందర్ నుండి చౌట్‌పల్లి రోడ్ వయా నర్సాపూర్ రోడ్డుపై స్లాబ్ కల్వర్టు, రూ.93 లక్షలతో కొనసముందర్ అమీర్‌నగర్ రోడ్ బిటి పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. నర్సాపూర్ గ్రామంలో రూ. కోటి 50 లక్షలతో నర్సాపూర్ గ్రామం నుండి సోమరాగిడి తండా వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారని, ఇనాయత్‌నగర్ గ్రామంలో రూ.కోటి 30 లక్షలతో ఇనాయత్‌నగర్ నుండి ఉక్లానాయక్ తండా వరకు రోడ్డు, రూ.కోటి 60లక్షలతో ఇనాయత్‌నగర్ నుండి అమీర్‌నగర్ వయా సర్పంచ్ తండా గట్టు పొడిచిన వాగుపై బ్రిడ్జ్ నిర్మాణము, రూ.23లక్షలతో ఇనాయత్‌నగర్ కొత్త చెరువుపై సూపర్ ప్యాసేజ్ నిర్మాణం ఆన్ ఫీడర్ చానల్ శంకుస్థాపన చేయనున్నారు. అమీర్‌నగర్ గ్రామంలో రూ.6లక్షల నియోజకవర్గ అభివృద్ధి నిధులతో సింగిల్ విండో గోడౌన్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేస్తారని దేవేందర్ తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

మిర్ధాపల్లి ఉన్నత పాఠశాలలో రూరల్ జోనల్‌స్థాయి వాలీబాల్ ఎంపికలు



ఎంపికలో పాల్గొన్న క్రీడాకారులు

నవతెలంగాణ-ఆర్మూర్

రూరల్ జోనల్ స్థాయి వాలీబాల్ సెలక్షన్స్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిర్ధాపల్లిలో ఎంపికలు నిర్వహించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంట శ్రీనివాస్‌రెడ్డి గురువారం తెలిపారు. జోనల్ 17 ఇయర్స్‌చ బాయ్స్, గర్ల్స్ వాలీబాల్ సెలక్షన్స్ చేపట్టినట్టు తెలిపారు. వీటికి ఆలూరు, జక్రాన్‌పల్లి, ఆర్మూర్ రూరల్ పరిధి నుంచి విద్యార్థులు వచ్చారని వివరించారు. స్థానిక పాఠశాల పీఈటి రాజేష్ ఆధ్వర్యంలో ఎంపికలు చేపట్టారు.

మండపాల్లో ప్రత్యేక పూజలు



అరికెలకు సన్మానం చేస్తున్న యువకులు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని సిరిపూర్ గ్రామంలో భారీ విగ్రహ ప్రతిష్టాపన చేసిన యువకులు కోరిక మేరకు గురువారం గ్రామంలోని వినాయకుడిని మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా యువకులు నర్సారెడ్డిని శాలువాతో సన్మానించారు. తదనంతరం విగ్రహ ప్రతిష్టాపన చేసిన ఫ్రెండ్స్ యూత్ యువకులను అభినందించారు. కార్యక్రమంలో రత్నాకర్ గౌడ్, బండారి నరేష్, శ్రీకాంత్, నవీన్‌రెడ్డి మోతే, శ్రీనివాస్ మంగలి, కొమ్ముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

- **జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

నవతెలంగాణ-ఆర్మూర్/భీంగల్



సదుపాయాలను పరిశీలిస్తున్న కలెక్టర్

రాబోయే ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కలెక్టర్, పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ గురువారం ఆర్మూర్, బాల్కొండ శాసనసభ నియోజకవర్గంలోని పలు మండల కేంద్రాల్లో ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాల్కొండ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి భీంగల్ పట్టణంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కొనసాగిన విధానాన్ని పరిశీలించారు. ఈ నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ, ఎన్నికల సామాగ్రిని భద్రపర్చే స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ తదితర వాటికి అనువైన కార్యాలయ కేంద్రాలను, ప్రభుత్వ భవనాలను సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. భీంగల్‌లోని తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం, దాని పరిసరాలను పరిశీలించారు. అదేవిధంగా ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలోని తహశీల్దార్, ఆర్డీఓ కార్యాలయాలను, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని పరిశీలించారు. పోలింగ్ సామాగ్రి స్వీకరణ, వాటి పంపిణీకి సరిపడా స్థలం అందుబాటులో ఉందా లేదా అని పరిశీలన చేశారు. రవాణా సౌకర్యం, టాయిలెట్స్ వంటి వసతులు ఉన్నాయా అని స్థానిక అధికారులను కలెక్టర్ ఆరా తీశారు. ఎన్నికల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, అవసరమైన చోట మరమ్మతులు, పరిశుభ్రత పనులు చేపట్టి పచ్చదనం పెంపొందించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా గట్టి భద్రతా ఏర్పాట్లు చేపడతామని సీ.పీ సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ తాసిల్దార్ కార్యాలయంలో ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను కలెక్టర్ సందర్శించి కేంద్రం నిర్వాహకులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి, అదనపు డీసీపీ జయరాం, ఏసీపీ జగదీష్ చందర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రషీద్, రెవెన్యూ డివిజనల్ అధికారి వినోద్ కుమార్, తాసిల్దార్ శ్రీకాంత్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

నవతెలంగాణ-నందిపేట్



నివాళి అర్పిస్తున్న పలువురు

స్వతంత్ర సమరయోధులు, తెలంగాణ ఉద్యమకారులు కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతిని నందిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. వెల్మల్ గ్రామంలో పద్మశాలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి భోగ రాము ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధులు, తొలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న నాయకులు కొండ లక్ష్మణ్ బాపూజీ అని, శాసన సభ్యునిగా ఎన్నికై ప్రజలకు ఎంతో సేవ చేశాడని, తెలంగాణ కోసం తన మంత్రి పదవిని కూడ తృణప్రాయంగా వదులుకున్న నికార్సైన తెలంగాణ వాది అని కొనియాడారు. కొండ లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ పౌరులు మర్చిపోలేరని కొనియాడారు. జిల్లా నాయకులు వైయస్ గంగాధర్, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి భోగ రాము, వాసల శ్రీనివాస్, సాంబారు శ్రీను, చిన్న దేవన్న, ఫరీద్, యూసుఫ్, దమ్మాయి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు తెలిపిన బినోల సొసైటీ చైర్మన్

నవతెలంగాణ-నవీపేట్

మహిళా రిజర్వేషన్ బిల్లుకై పోరాటం చేసి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడంతో ఎమ్మెల్సీ కవితకు హైదరాబాదులోని స్వగృహంలో కలిసి బినోల సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాన్లు గురువారం కృతజ్ఞతలు తెలిపారు. దేశంలోని మహిళలందరికీ న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకు భారత్ జాగృతి ఆధ్వర్యంలో పోరాటం చేసి మహిళా బిల్లు ఆవశ్యకతను కేంద్ర ప్రభుత్వానికి తెలిసేలా కృషిచేసి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంలో కీలక పాత్రను ఎమ్మెల్సీ కవిత పోషించారని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో పెట్టాలి

- **ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్**

నవతెలంగాణ-నవీపేట్

ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రస్తుత ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే పెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే బిల్లు ప్రవేశపెట్టాలని లేనియెడల మాదిగల ద్రోహిగా మిగిలిపోతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు అన్ని పార్టీలు అనుకూలంగా ఉన్నప్పటికీ బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధి చూపకపోవడంతోనే ఆలస్యం అవుతుందని అన్నారు. ప్రధానమంత్రి హామీ ఇచ్చినప్పటికీ వర్గీకరణ జరగక పోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ సైతం మౌనంగా ఉండడం దుర్మార్గమని అన్నారు. వర్గీకరణ జరిగే వరకు పోరాటాన్ని ఆపబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి నియోజకవర్గ కోఆర్డినేటర్ మానికోళ్ల గంగాధర్, గుర్రాల మోహన్, సంజీవ్, పద్మ, చింతల సాయన్న, మైలారం బాబు, సాయిలు, నర్సయ్య, సిలమల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

రాగి తీగల చోరీ

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని బోర్గం, తానాకుర్తి శివారు ప్రాంతంలో గల వ్యవసాయ క్షేత్రంలో గల 25కిలో వాట్స్ గల ట్రాన్స్‌ఫార్మర్ నుండి గుర్తుతెలియని వ్యక్తులు రాగి తీగలు దొంగిలించారు. వెంటనే అక్కడికి ఏఈ బాబా శ్రీనివాస్ చేరుకొని మోపాల్ ఎస్సైకి ఫిర్యాదు చేశారు. ఎస్సై ఎల్.రామ్ ఘటనా స్థలానికి చేరుకొని అక్కడ ప్రాంతాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉదయం సంఘం భవనంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాట స్ఫూర్తిని బీసీలందరూ ఆదర్శంగా తీసుకొని, బహుజన రాజ్యాధికారం సాధించేలా ముందుకుసాగాలని పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు బ్రమ్మదండి లింగం అన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం పెద్దలు జోగు నర్సయ్య, చిల్క గోపాల్, కమలాకర్, జ్ఞానేశ్వర్, దయానంద్, వెంకటరమణ, రవీందర్, శైవ రఘు, జోగు నరేందర్, శివకుమార్, దినేష్, భూమేశ్వర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగుల భారీ ర్యాలీ

- **11వ రోజుకు చేరిన సమ్మె**

నవతెలంగాణ-ఆర్మూర్

అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె గురువారంతో 11వ రోజు కొనసాగింది. పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా బస్టాండ్ ముందర వరకు కెనాల్ కట్ట బ్రిడ్జి మీదుగా ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ వెల్ఫేర్స్ అధ్యక్షురాలు చంద్రకళ, సిఐటియు మండల కన్వీనర్ కుతాడి ఎల్లయ్య మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లను, హెల్పర్లను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాలకు రూ.5,00,000 ప్రమాద బీమా కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు నాగరాజు, జవహర్ సింగ్, అంగన్వాడి టీచర్లు జగదాంబ, సునంద, అరుణ, లక్ష్మి, చంద్రకళ, ఆయాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భగవాన్ బలరాం జయంతి



బలరాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని తానాకుర్థ్ గ్రామంలో రైతులు, భారతీయ కిసాన్ సంఘ్ సభ్యులు బలరాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తనకుర్తి మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని, అటువంటి రైతులు చాలీచాలని ఆదాయంతో ఎంతో ఇబ్బంది పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం కానీ కేంద్ర ప్రభుత్వం గానీ రైతుకు మద్దతు ధర ఇచ్చే విధంగా చూడాలన్నారు. అలాగే జిల్లాలో రెండు చక్కెర ఫ్యాక్టరీలు ఉన్నాయని ఒకప్పుడు దేశంలోనే అతిపెద్ద ఫ్యాక్టరీలుగా గుర్తింపు పొందినవి కేవలం మన జిల్లాలో ఉన్నాయని, అటువంటి వాటిని పట్టించుకునే వారు కరువయ్యారని ఆయన తెలిపారు. కరోనా సమయంలో అందరూ నిస్సహాయులుగా ఉంటే రైతులు మాత్రమే కష్టపడి పంట పండించి ప్రజలందరికీ అన్నం పెట్టిన మహనీయులని ఆయన తెలిపారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ అధ్యక్షుడు అంగలి రవి, చిరంజీవి, రమేష్, సురేష్, మహేందర్, నరేందర్, రాజు, విజయ్, బుజెందర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

జోనల్‌స్థాయి వాలీబాల్ క్రీడాకారుల ఎంపికలు

నవతెలంగాణ-ఆర్మూర్

వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలో జోనల్ స్థాయి వాలీబాల్ అండర్ 14, 17 స్థాయి వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నామని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పెంట జలంధర్ గురువారం తెలిపారు. ఈ ఎంపిక పోటీలలో క్రీడాకారులు బాలికలు 100, బాలురు 100 పాల్గొన్నారని తెలిపారు. ఈ ఆటల పోటీలను వ్యాయామ ఉపాధ్యాయులు మంచిర్యాల సురేష్ కుమార్, పవన్, మల్లేష్‌గౌడ్, గంగమోహన్, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన రూరల్ మండలం బంజారా నాయకులు



ఎమ్మెల్యేతో బంజారా నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

టీఎస్ ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మండలంలో గల వివిధ గ్రామాలలో అభివృద్ధి పనుల కోసం బంజారా నాయకులు ఎమ్మెల్యేను కలిశారు.

ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

33శాతం మహిళా బిల్లు పార్లమెంటులో పాసైన సందర్భంగా ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి ఎంపీపీ కుంచాల విమల రాజు పాలాభిషేకం చేశారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి మండల పరిషత్ అధ్యక్షురాలు కుంచాల విమల రాజు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో తొర్లికొండ ఎంపీటీసీ సంకేపల్లి పద్మ, అర్గుల్ మాజీ ఎంపీటీసీ లక్ష్మీ, పడకల్ మాజీ ఎంపిటిసి సుజాత, మండల మహిళా ఉపాధ్యక్షురాలు జమున భాయ్, డ్వాక్రా మహిళలు, ఐకెపి మహిళలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రజాదరణ చూసి ఓర్వలేక.. మంత్రిపై బురదజల్లే ప్రయత్నం

- **బాధిత కుటుంబానికి అండగా మంత్రి**
- **ప్రతిపక్ష నాయకుల వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ నాయకులు**

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మంత్రి ప్రశాంత్‌రెడ్డి చేసే అభివృద్ధి, ఆయనకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక అభియోగాలు చేస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకులు బురద జల్లె ప్రయత్నం చేయడం సరైంది కాదని బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెడ్డు కిరీటి అన్నారు. గురువారం మండలంలోని హాస కొత్తూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్‌తో కలిసి మాట్లాడారు. గ్రామంలో నిర్వహించిన నిరసన దీక్షలో కాంగ్రెస్ నాయకులు మానాల మోహన్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, బిజెపి నాయకులు మల్లికార్జున్‌రెడ్డి మంత్రి ప్రశాంత్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. భవిష్యత్తులో మంత్రి ప్రశాంత్‌రెడ్డిపై ఎలాంటి వాక్యాలు చేసిన ఊరుకునేది లేదన్నారు. గతంలో రైతులపై కేసు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పిన కాంగ్రెస్ పార్టీ ఈ రోజు కేసుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. గ్రామంలో జరిగిన నిరసన దీక్ష కాంగ్రెస్, బిజెపి నాయకుల రాజకీయ స్వార్థం కోసం చేసిన దీక్ష అని విమర్శించారు. పోలీస్ వ్యాన్ ధ్వంసం చేసినందుకు కేసులు పెడితే దానికి మంత్రి బాధ్యత ఎట్లా అవుతుందని ప్రశ్నించారు?. ఏమైనా సమస్యలు ఉంటే చర్చించుకోని సామరస్యంగా పరిష్కరించుకోవాలి కానీ రాజకీయం చేయడం సరికాదన్నారు. బాధిత కుటుంబ పరిస్థితులు తెలుసుకొని వారికి అండ ఉంటానని భరోసానిచ్చారని తెలిపారు. మృతుడు మాలావత్ సిద్ధార్థ్ తండ్రి అనారోగ్యంతో మంచానికే పరిమితమైన బాధలను విని చలించిపోయి తక్షణమే రూ.లక్ష 50వేలు అందించి సహాయం చేసిన గొప్ప మనస్సు మంత్రి కుటుంబానిది అన్నారు. కుటుంబంలోని పెద్ద కుమారుడు చదువు పూర్తయ్యే వరకు ఖర్చు మొత్తం భరించేందుకు మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. చిన్న కుమారుడికి అవుట్ సోర్సింగ్‌లో ఉద్యోగ భరోసా కల్పించి, మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీటు మాట్లాడి ఇప్పించడమే కాకుండా ఉచిత బస్సుపాస్ అందించడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో అయినా ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఇప్పిస్తానని, భవిష్యత్తులో ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారి కుటుంబానికి పూర్తిగా అందేలా కృషి చేస్తానని మంత్రి ఆ కుటుంబానికి మాటిచ్చారన్నారు. ఇందుకు ఆ కుటుంబం మంత్రికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారని గుర్తుచేశారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు శవ రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకోవడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో నాయకులు గడ్డం శ్రీధర్, కిషన్‌గౌడ్, సోముల నరేందర్, మోహన్ నాయక్, మేడం రమేష్, తెడ్డు రాజన్న, ఏలేటి లింగారెడ్డి, బక్కూరి గోపి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బిడ్డకు ముర్రపాలు తప్పనిసరి

- **ఐసిడిఎస్ పిడి రసూల్ బి**

నవతెలంగాణ-ఎడపల్లి



పోషణమాసం గర్భిణులకు, బాలింతలకు అవగాహన

అప్పుడే పుట్టిన బిడ్డకు బాలింతలు ముర్రపాలు తప్పనిసరిగా పట్టించాలని తద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఐసిడిఎస్ పిడి రసూల్ బి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో బోధన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీమంతాలు, పోషణ మహోత్సవం, కార్యక్రమాలతో పాటు మహిళా గర్భిణులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్త్రీ శిశుసంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ రసూల్ బి, ఐసిడిఎస్ బోధన్ ప్రాజెక్ట్ సిడిపిఓ జానకిలతో పాటు స్థానిక ఎడపల్లి ప్రజాప్రతినిధులు అధికారులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఎడపల్లి మండలంలోని 35 అంగన్వాడి కేంద్రాల ఉపాధ్యాయులు పోషణ వన ఉత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. అంగన్వాడీ ఉపాధ్యాయులు ఆకుకూరలు వివిధ రకాల పండ్లు ఫలహారాలతో పాటు రాగితో కూడిన పానీయాలను అక్కడే తయారు చేశారు. జిల్లా పీడీ రసూల్ బి ఆకు కాయగూరలతో పాటు ఇతర కార్యక్రమాలను ఆమె చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎడపల్లి ఎంపీపీ కే శ్రీనివాస్ అధ్యక్షతన, జిల్లా పిడి రసూల్ బి మాట్లాడారు.. మండలంలో ఉన్న ప్రతి అంగన్వాడీ కేంద్రంలో సీమంతాలు, పోషణ మాసోత్సవం, ఐసిడిఎస్‌కు సంబంధించిన కార్యక్రమాలను ప్రతి అంగన్వాడి ఉపాధ్యాయులు తమ కేంద్రాలలో నిర్వహించాలని ఆమె సూచించారు. సెప్టెంబర్ ఒకటో తారీకు నుండి 30 తారీఖు వరకు ఈ కార్యక్రమాలను నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాలలో కొనసాగిస్తున్నట్లు వివరించారు. గర్భిణులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారని ఆమె గుర్తుచేశారు. అంగన్వాడి కేంద్రంలో బాలమృతంతో పాటు పాలు గుడ్లు పౌష్టికాహారాలు లభిస్తాయని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా అంగన్వాడి కేంద్రాలకు వచ్చే బాలబాలికల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వారికి ఆరోగ్య పరీక్షలను కూడా నిర్వహించాలని గుర్తు చేశారు. చిన్నారి బాల బాలికలు బరువు తక్కువ ఉన్నట్లయితే వారికి బాలామృతంతో పాటు పౌష్టికాహారాన్ని క్రమంగా అందిస్తే బరువు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఎంపీడీవో గోపాలకృష్ణ మాట్లాడారు. ఎడపల్లి మండల అంగన్వాడి కేంద్రాల ఉపాధ్యాయులు అంకితభావంతో పనులు చేస్తున్నందుకు సంతృప్తికరంగా ఉందన్నారు. అధికారులకు ప్రజాప్రతినిధులకు ఐసిడిఎస్ బోధన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి బోకెను అందించారు. కార్యక్రమంలో బోధన్ సిడిపిఓ జానకి, జెడ్పి ఉపాధ్యక్షురాలు రజిత, ఎంపీడీవో గోపాలకృష్ణ, ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజ్ కుమార్, ఐసిడిఎస్ ఎడపల్లి మండల సూపర్వైజర్ వినోద, ఎడపల్లి సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్, ఐసిడిఎస్ నిజామాబాద్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నిల్వ నీటిలో డీజిల్ బాల్స్



నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలో స్వచ్ఛత హి వారోత్సవాలలో భాగంగా గ్రామపంచాయతీ ఆవరణంలో స్థానిక సర్పంచ్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో డీజిల్ బాల్స్‌ను నిల్వ నీటిలో గురువారం వేశారు. ఈ సందర్భంగా గ్రామంలో వర్షానికి నిల్వ నీటిలో డీజిల్ బాల్స్ వేయడం వల్ల లార్వాలు శ్వాస ఆడకపోవడంతో చనిపోతాయని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దార్గల అనిత, మండల కో ఆప్షన్ మెంబర్ కొక హైమ్మద్, వార్డు మెంబర్లు లక్ష్మీ నారాయణ, లక్ష్మన్, తిరుమల నర్సాగౌడ్ ఆశావర్కర్లు పాల్గొన్నారు.